అమృతాంజనివారి
త్రామరమంధు
Amrutanjan KING WORM OINTMENT
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

300454

అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము
AMRUTANJAN

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 197 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 21-10-1957 Reg. No. M. 1118 4 పుటలు 7 నయాపైసలు

చిన్న నీటివనర్లకోసం కేంద్ర సహాయం

బావులుత్రవ్వడానికికూడా ధనం ఇస్తారట

చెరువుల బాగుసేతకు తగు సహాయం రావచ్చునని మంత్రి ఆశ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 20: "తెలంగాణాలో చిన్న నీటివనరులను బాగుచేసేందుకు 30 లక్షలరూపాయలు, కృష్ణా బారేజీక్రింద కాల్వల విస్తరణకు 30 లక్షల రూపాయలు త్వరలో కేంద్రప్రభుత్వం మనకు సహాయం చేయవచ్చు. రాష్ట్రంలో సాగుకు ఉపయోగపడే బావులు అయిదువేలు త్రవ్వడానికికూడా కేంద్రం సహాయపడుతుంది" అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖామంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఈవారం చెప్పారు.

శ్రీనగర్‌లో చిన్న నీటివనరుల గురించి జరిగిన సమావేశంలో పాల్గొని శ్రీ తిమ్మారెడ్డి, నీటిపారుదలశాఖా మంత్రి శ్రీ కె. వి. వరసింగరావు నేడు తిరిగివచ్చారు.

శ్రీ తిమ్మారెడ్డి ఇలా చెప్పారు: "కేంద్ర వ్యవసాయ, ఆహార శాఖవారు ప్రణాళిక వ్యయంలో నిమిత్తంలేకుండా యావద్భారతదేశంలోనూ చిన్న నీటి, వనరుల అభివృద్ధికోసం పథకాలను రూపొందించేందుకు ప్రణాళికా సంఘంవారిని కోరుతున్నారు.

ఆంధ్రలో చెరువులు మరమ్మతు కావలసినవి చాలా ఉన్నందున, అందులో మనకుకూడా తగినంత సహాయం రాగలదని ఆశిస్తున్నాం. మనకు ఇరవై వేల చావులు కావాలని కోరాము. కాని ఐదు వేలే వారు మంజూరు చేస్తున్నారు. ఒక్కొక్క బావికీ ఎంత ఇవ్వాలన్నది తరువాత తెలుసుకుంటాము. ఈ పథకం వల్ల కృష్ణ, గోదావరి, గుంటూరు జిల్లాలలో మెట్టతాలూకాల రైతులకు మంచిపథకం జరగగలదని అనుకొంటున్నారు."

రైల్వే టెలిగ్రాఫ్ సిగ్నలర్లకు హిందీ నిర్బంధం

న్యూఢిల్లీ, అక్టోబరు 9: రైల్వే టెలిగ్రాఫ్ కార్యాలయాల్లోని సిగ్నలర్లకు హిందీ శిక్షణను నిర్బంధం చేయాలని రైల్వేబోర్డు నిర్ణయించింది.

టెలిగ్రాఫిస్టుగా ఎన్నికయిన అభ్యర్థికి హిందీ పరిజ్ఞానం ఉంటే రు. 50 గౌరవ భృతిగా ఇవ్వటానికి రైల్వే సంస్థలకు యిప్పుడు అధికారం లభించింది.

ఈ 21 న ఢిల్లీకి 10 లక్షల ఖాక్సర్ల 'శాంతిదండు'

లాహోర్, అక్టోబరు 19: కాశ్మీర్‌కు విముక్తి కల్పించటానికి ఖాక్సర్ నాయకుడైన అల్లామామష్రాకీ నాయకత్వంలో, భారత దేశానికి దండు పెడల వలసినదిగా ప్రజలను రెచ్చగొట్టే పెద్ద పెద్ద ప్రకటన పత్రాలు లాహోర్ అంతటా కనిపించాయి. 10 లక్షల మంది ఖాక్సర్లతో ఈ 21 న ఢిల్లీకి శాంతియుతంగా దండు పెడలటానికి అల్లామా సంకల్పించాడని, యీ ప్రకటన పత్రాల్లో ఉన్నది. ఈ 21 నెహ్రూ ప్రభుత్వానికి గడ్డుదినమనీ ఆరోజున భారత దేశం అంతటా దౌర్జన్యం ప్రబలుతుందనీ జ్యోతిషశాస్త్రం తెలుపుతున్నదట.

ప్రవేశపత్రాలు లేకుండా సరిహద్దు అతిక్రమించి భారతదేశంలోకి పోవలసిందిగా ప్రజలను రెచ్చగొట్టాడనే ఆరోపణపై యిక్కడి ఒక న్యాయస్థానం అల్లామామష్రాకీని విచారిస్తున్నది.

పంజాబ్ తీవ్రవిరసన

చండీఘర్, అక్టోబరు 19: గత గురువారం రోజున అల్లామా మష్రాకీ అనుయాయులైన ఖాక్సర్లు, సరిహద్దు దాటి యిద్దరు పంజాబ్ సాయుధ పోలీసులను, ఒక పోర్టుల్ తగిలించినందుకుగాను పంజాబ్ ప్రభుత్వం, పశ్చిమ పాకిస్థాన్ ప్రభుత్వానికి తీవ్ర నిరసన తెలియజేసింది.

అంధ్రకు ఉత్తమజాతి రాణి ఈగలు

న్యూఢిల్లీ, అక్టోబరు 19: తేనె ఉత్పత్తిని హెచ్చు చేయాలనే ఉద్దేశ్యంతో కోస్తా ప్రాంతాలకు తగిన ఉత్తమజాతి రాణితేనీగలను రూపొందించే ఒక పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేయాలని భారత వ్యవసాయ పరిశోధక మండలికి చెందిన వ్యవసాయ సంఘం సిఫార్సుచేసింది.

బోళ్లవెంకటప్పయ్య రాసు మృతి

గుంటూరు, అక్టోబరు 14: శ్రీరామ మందిరం నిర్మాత, శ్రీ బోళ్ల వెంకటప్పయ్య శెట్టి 91 వ ఏట నిన్న నిర్యాణం చెందారు. రామభక్తులు, శ్రీరామ మందిరం తోపాటు, ఒక ప్రత్యేక్షమూడా నిర్మించారు.

రష్యా ఉపగ్రహం

ఖండాంతరవేధి రాకెట్‌తో పంపారట

మాస్కో, అక్టోబరు 19: ఆగస్టు నెలలో రష్యాలో పరీక్షార్థం ప్రయోగించినదగిన ఖండాంతరవేధి రాకెట్‌ను 'స్పుట్నిక్' (ఉపగ్రహాన్ని) విడిచిపెట్టడానికి ఉపయోగించినట్లు సోవియెట్ శాస్త్రజ్ఞులు నిర్ణయించారు.

'స్థానిక సంస్థలను మహిళలు నిర్వహించాలి'

ఉదయపూర్, అక్టోబరు 19: గృహ వ్యవహారాలను తీర్చి దిద్దడంలో మహిళలు అత్యంత సమర్థులనీ అందువల్ల స్థానిక సంస్థల నిర్వహణ వారి ఆధీనం చేయాలనీ ఇక్కడ జరిగిన సమావేశ సభలో మాట్లాడుతూ లోక్‌సభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ అన్నారు.

కర్నూలు, అక్టోబరు 19: పురపాలక సంఘం సమావేశమై ఆహారపదార్థాల ధరలు పెరిగిపోతున్నందున పట్టణంలో చౌకదుకాణాలు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.



కెనడాలో ఇటీవల జరిగిన కామన్వెల్త్ ఆర్థికమంత్రుల సమావేశం: మొదటివరస-అంజద్ అలీ (పాకిస్థాన్), కె. యఫ్. కాజీ (దక్షిణాఫ్రికా), పీటర్ థార్నీక్రాఫ్ట్ (ఇంగ్లండు), డొనాల్డ్ మెమింగ్ (కెనడా), ఆర్థర్ ఫాడెన్ (ఆస్ట్రేలియా), టి. టి. కృష్ణమాచారి (భారతదేశం), జేమిడ్ ఎన్నల్స్ (ఇంగ్లండు వాణిజ్యమంత్రి); మలివరస—డి. మెకిన్‌టైర్ (కెనడా). టి. యల్. మెక్లోనాల్డ్ (న్యూజీలాండ్), స్టాన్లీ డిజోయ్‌సా (సింహళం), గోర్డన్ బర్బిల్ (కెనడావాణిజ్యమంత్రి), రొనాల్డ్ మాడ్లింగ్ (ఇంగ్లండ్ ఖజానామంత్రి), కె. ఎం. గడెడెమా (ఘనా), హెచ్. హిక్కీ (మలయా).

యుగోస్లావియాతో పశ్చిమ జర్మనీ తెగతెంపు

'శత్రుచర్య' అని యుగోస్లావ్ ప్రభుత్వ ప్రకటన

బాన్, అక్టోబరు 19: యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో తూర్పు జర్మనీ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని గుర్తించినందుకు ప్రతీకారంగా పశ్చిమ జర్మనీ ఈ రోజున యుగోస్లావియాతో సంబంధాలు త్రెంచుకొన్నది.

జర్మనీదేశం తరఫున మాట్లాడడానికి తనవుమాత్రమే హక్కు ఉన్నదని, తూర్పుజర్మనీ ప్రభుత్వాన్ని గుర్తించడం 'స్నేహరహితమైన చర్య' అని పశ్చిమజర్మనీ ప్రభుత్వం చెబుతున్నది.

యుగోస్లావియాతో రాజకీయ సంబంధాలు త్రెంచుకొనడానికి పశ్చిమ జర్మనీ నిర్ణయించడం 'శత్రుచర్య'గా పరిగణిస్తున్నట్లు యుగోస్లావియా ప్రభుత్వం నేటిరాత్రి ప్రకటించింది.

యుగోస్లావ్ రాయబారి అధిక్షేపణ

యుగోస్లావియాతో రాజకీయ సంబంధాలు త్రెంచుకొన్నట్లు తెలియచేస్తూ పశ్చిమజర్మనీ విదేశాంగమంత్రి డాక్టర్ హైన్రిక్ వాన్ బ్రెంటానో ఈ రోజున బాన్‌లోని యుగోస్లావ్ రాయబారి శ్రీ దూసన్ క్వెడర్‌కు ఒక లేఖ అందజేశారు. దానిని అందుకొన్న వెంటనే పశ్చిమజర్మనీ చర్యపట్ల శ్రీ క్వెడర్ "తీవ్రమైన ఆక్షేపణ" తెలియచేస్తూ, రాజకీయ సంబంధాలు త్రెంచుకోవడానికి తగిన కారణం ఏమీ లేదని చెప్పారు.

లోగడ జర్మనీతో యుద్ధంలో యుగోస్లావియా ప్రజలలో సూటికి 12 వంతులమంది నిహతులైనారు. అయినప్పటికీ జర్మనీప్రజలతో రాజీపడడానికి యుగోస్లావియా అంగీకరించినది. జర్మన్ కైదీలు అందరిని విడిచిపెట్టిన మొదటిదేశం యుగోస్లావియా.

"యుగోస్లావియాతో రాజకీయ సంబంధాలు త్రెంచుకొనడం జర్మనీ ఏకీకరణకు దోహదం ఇచ్చే చర్యగా ప్రపంచ ప్రజలు పరిగణించరు. పొరుగువ్యక్తితో కారణ వివేకంలేకుండా ఒత్తిడిచేయడంద్వారా జర్మనీ సమస్య పరిష్కరించడానికి జరిగిన ప్రయత్నమని ప్రపంచం గుర్తిస్తుంది" అని యుగోస్లావ్ రాయబారి ప్రకటించాడు.

విదేశాంగమంత్రి కార్యాలయంలో నుంచి బయటికి వచ్చినతరువాత విలేఖరులతో మాట్లాడుతూ యుగోస్లావ్ రాయబారి పైవిధంగా చెప్పారు.

రాజకీయ సంబంధాలు విచ్ఛేదం అయిన కారణంచేత పశ్చిమ జర్మనీ, యుగోస్లావియా జరుపుకొన్న ఆర్థిక ఒప్పందాలుకూడా రద్దుఅవుతాయాఅని విలేఖరులు ప్రశ్నించగా, "అవి రద్దుకావు, ఒడంబడిక ఒడంబడికగానే ఉంటుంది" అని శ్రీ క్వెడర్ చెప్పారు.

వాన్ బ్రెంటానో ప్రకటన

తరువాత పత్రికా విలేఖరులతో గోష్ఠిలో ప్రసంగిస్తూ, యుగోస్లావియాలో పశ్చిమజర్మనీకి సంబంధించిన వ్యవహారాలు నిర్వహించే బాధ్యత వహించమని ఫ్రాన్సును కోరినట్లు విదేశాంగమంత్రి డాక్టర్ వాన్ బ్రెంటానో చెప్పారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు: "యుగోస్లావియా రాజకీయమర్యాదలు పాటించలేదు. చివరిదాకా అలాంటి చర్య జరిపేలేదు. అయితే యుగోస్లావియా ప్రకటిస్తూ వచ్చినది. తూర్పు జర్మనీ ప్రభుత్వాన్ని గుర్తించడానికి గల కారణాలు గురించి పశ్చిమజర్మనీ ప్రభుత్వంతో చర్చించడానికి ప్రయత్నించకూడా చేయలేదు. యుగోస్లావియాయుచర్య అంతర్జాతీయ జైకుమ్యం కొలగించడానికి ఏవిధంగానూ తోడ్పడేదికాదు.

"పశ్చిమజర్మనీ ఆక్షేపణ తెలియపరచడంతో సరిపెట్టుకుంటే, జర్మనీలో రెండు ప్రభుత్వాలుఉన్నాయనే రష్యా వాదాన్ని అంగీకరించినట్లు అయి వుండేది. స్వతంత్ర ఎన్నికల ద్వారా కాక, స్వతంత్రమైన ప్రభుత్వానికి, అస్వతంత్రమైన ప్రభుత్వానికిమధ్య రాయబారాల ద్వారానే జర్మనీ ఏకీకరణ సాధ్యమనే రష్యా వాదంకూడా అంగీకరించినట్లు అయివుండేది.

"పశ్చిమజర్మనీతో రాజకీయ సంబంధాలు కలిగిన ఏ దేశం అయినా తూర్పు జర్మనీని గుర్తించినట్లయితే అది స్నేహరహితమైన చర్యగా పరిగణించడం జరుగుతుందంటూ లోగడ చేసిన ప్రకటనలకు పశ్చిమజర్మనీ కట్టుబడివున్నది.

యుగోస్లావ్ ప్రభుత్వ ప్రకటన

బెల్‌గ్రేడ్, అక్టోబరు 19: యుగోస్లావియాతో పశ్చిమజర్మనీ రాజకీయ సంబంధాలు త్రెంచుకొనడం 'శత్రుచర్య' అని యుగోస్లావియా ప్రభుత్వం నేటిరాత్రి ప్రకటించినది.

విదేశాంగశాఖ ఈ సందర్భంలో చేసిన ప్రకటనలో ఇంకా ఇలా ఉన్నది: "ఇది పశ్చిమజర్మనీ బచ్చికంగా జరిపిన చర్య. శాంతికాలంలో ఇట్టిచర్య జరపడం సంప్రదాయానికి విరుద్ధం.

"ఈ చర్యపట్ల యుగోస్లావియా ప్రజలు, ప్రభుత్వము అసమ్మతి ప్రకటిస్తున్నారు. శత్రుచర్యగా పరిగణిస్తున్నారు. యుగోస్లావియా తన విధానం మార్చుకోనేటట్లు చేయడానికి పశ్చిమ జర్మనీ ఈ విధంగా ఒత్తిడిచేస్తున్నది. ఇది యుగోస్లావియా అంతరంగిక వ్యవహారాలలో జోక్యం. రాక్షసమైన ప్రతికారచర్య.

"పశ్చిమజర్మనీ విధానం ప్రపంచ శాంతిరక్షణకు, అంతర్జాతీయ సహకారానికి, ఐక్యరాజ్యసమితి ప్రణాళికకు విరుద్ధం. యుగోస్లావియా సర్వతంత్ర స్వతంత్రదేశం. యుగోస్లావియా సర్వతంత్ర స్వతంత్రతలను ఈవిధంగా మార్చు చేయడం సాధ్యంకాదు."

భారతదేశానికి జపాన్ బట్టలమిల్లు యంత్రాలు

వాయిదాపద్ధతిపై సరఫరా చేయడానికి ఒప్పందం

న్యూఢిల్లీ, అక్టోబరు 19: వాయిదాలలో మూల్యం చెల్లించే పద్ధతిపై జపాన్ బట్టల మిల్లు యంత్రాలను భారత దేశానికి సరఫరా చేయడానికి భారత ప్రభుత్వ వాణిజ్యసంస్థ, జపాన్ బట్టల మిల్లు యంత్రాల నిర్మాతల సంఘము జరుపుకొన్న ఒడంబడికపై సంతకాలు జరిగినవి.

విదేశాలద్రవ్యం కొరత ఏర్పడిన ప్రస్తుత పరిస్థితిలో భారతదేశంలోని బట్టల పరిశ్రమ అభివృద్ధి పరచడానికి ఈ ఒప్పందం తోడ్పడుతుంది.

ప్రభుత్వ వాణిజ్యసంస్థ తరఫునసంస్థ అధ్యక్షులు శ్రీ కె. బి. లాల్, జపాన్ బట్టల మిల్లు యంత్రాల నిర్మాతల సంఘం తరఫున ఆ సంఘాధ్యక్షుడు శ్రీ టి. ఇషిదో ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ ఒడంబడిక ననుసరించి జపాన్ మిల్లు యంత్రాల నిర్మాతల సంఘం భారతదేశానికి కార్డింగ్ ఇంజన్లు, స్పీడ్, రింగ్ ఫ్రేమ్సు, బ్లోయింగ్ యంత్రాలు, ఆటోమాటిక్ మగ్గాలు, హైస్పీడ్ వైండింగు, కార్డింగ్ యంత్రాలు, పైపింగ్ యంత్రాలు, డ్రాయింగ్ ఫ్రేమ్సు, కూంబింగు సెట్సు, కాటన్ కేస్ స్పిన్నింగుయంత్రాలు, నీల్కు, ఆర్ట్ సిల్కు, నీల్కు స్పిన్నింగు, టిబింగు యంత్రాలు సరఫరా చేస్తాంది.

ఆయాయంత్రాలసరఫరావిషయంలో కొనుగోలుదారులు, విక్రయ సంస్థలు తిరిగి ఒప్పందాలు జరుపుకోవలసి ఉంటుంది. అవి అమలుజరిగేటట్లు చూడడానికి భారత ప్రభుత్వ వాణిజ్య సంస్థ కృషిచేస్తాంది. యంత్రాల ఎగుమతికి తోడ్పడుతూ, ధరలు చవకగా ఉండేటట్లుచూడడానికి జపాన్ సంఘం కృషిచేస్తాంది.

కంట్రాక్టుపై సంతకాలు జరిగిన వెంటనే కొనుగోలుదారు మూల్యంలో పదివంతు చెల్లించవలసి ఉంటుంది. యంత్రాలు ఎగుమతిచేసిన సమాచారం చేరగానే మూల్యంలో నూటికి పది వంతులు తిరిగి చెల్లించవలసి ఉంటుంది. తతిమ్మా 80 వంతులు పది అర్ధసంవత్సరం వాయిదాలలో చెల్లించవలసి ఉంటుంది. నూటికి ఆరువంతులు వడ్డీ చెల్లించాలి.

కాంగ్రెస్ సమావేశం ఏర్పాట్లు

గౌహతి, అక్టోబరు 19: జనవరి 19 న జరిగే 63 వ భారతజాతీయ కాంగ్రెస్ సమావేశానికి ఇక్కడకు పదేడుమైళ్ళదూరంలోని రుంలక్ బారిలో ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఇక్కడ కాంగ్రెస్‌నగర్‌ను రూపొందిస్తున్నారు. ఈప్రాంతంలోనే గౌహతి విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పుతున్నారు. ఇక్కడ కొన్ని విద్యాలయభవనాలు పూర్తి అయ్యాయి. 410 అడుగుల వ్యాసార్థంలో సువిశాల పథకు పందిరినిర్మిస్తున్నారు. దీనికి చుట్టూ భద్రతాఏర్పాటులు, కౌంటరు, వంటశాలలు, భోజనశాలలు ఉంటాయి.

ఈ ఏర్పాట్లకుగాను ఆహ్వానసంఘం ఇప్పటికే ఏడులక్షల రూపాయలను వసూలుచేసింది. మొత్తం 15 లక్షలు వసూలుచేయాలని ఉద్దేశించారు. సువిశాల పథ సందిరకు మాలుగు లక్షల రూపాయలు కేటాయించారు. ఈ ఏర్పాట్లన్నీ రెండు వదరపుమైళ్ళని స్థిర్లంలో జరుగుతున్నాయి. ఈ భూమిని చదును చేసేందుకు ఆరుబుల్ డోజర్లను, ట్రాక్టర్లను ఉపయోగిస్తున్నారు. నీటికోసం గొట్టం బావులను త్రవ్వారు. గౌహతి విశ్వవిద్యాలయానికి చెందిన భవనాలను కొన్నింటిని ఆహ్వాన సంఘానికి ఇచ్చారు.

ఉత్తరప్రదేశ్‌లో ఐనుము రాగి గనులు

లక్నో, అక్టోబరు 19: ఉత్తరప్రదేశ్ ఐనుము రాగి, సీసం నిలువలున్నాయని భూగర్భ పరిశోధనశాఖ జరిపిన పరిశీలన వల్ల తెలిసింది. ఈ రాష్ట్రంలో చలువరాయి కూడా అధికంగా దొరకుతుంది.

యుగోస్లావియా

పశ్చిమ జర్మనీ తెగతెంపు

పశ్చిమ జర్మనీ తెగతెంపు

యుగోస్లావియా

యుగోస్లావియా

యుగోస్లావియా

ఉద్యోగులు- ఉద్యోగాలు

కర్నూలు, వైద్య కళాశాలలో ట్యూటరుగా ఉన్న డా॥ ఎ. వెంకటప్పయ్యను, గుంటూరు వైద్యకళాశాలలో ట్యూటరుగా, డా॥వి.ఎం.బాస్కర్ రావు స్థానానికి బదిలీచేశారు. డా॥బాస్కర రావు ఉద్యోగానికి రాజీనామా ఇచ్చారు.

విశాఖజిల్లా పబ్బవరం పశూజివికాసఖండం చికిత్సాలయంలో అసిస్టెంట్ సర్జన్ డా॥ బి. వి. కె. సోమయాజులను విశాఖజిల్లా బుడితికి బదిలీచేశారు. అక్కడ ఉన్న డా॥ వి. కామేశ్వర రావును విశాఖజిల్లా పాయక లోకల్ ఫండు ఆసుపత్రికి మార్చారు.

హుజూర్ నగర్ ప్రభుత్వ చికిత్సాలయంలోని అసిస్టెంట్ సర్జన్ డా. జగదీశచందర్ను నెలవుపుంచిరాగానే, మళ్లీ అక్కడే నియమించారు.

చింతలపూడి పశువైద్యశాలలో కాంపౌండరుగా పనిచేస్తున్న శ్రీ ఎస్. సి. సుందర్రావారిని, పాడవాయి పశు-పాడిక్షేత్రానికి శ్రీ కె. కోటయ్య స్థానే సూపరింటెండెంటుగా బదిలీ చేశారు. శ్రీ కె. కోటయ్యను లాం పశువైద్యశాలకి, ఎం. ఎస్. ఆర్. ఆంజనేయులుస్థానే సూపరింటెండెంటుగా బదిలీచేశారు. శ్రీ ఎం. ఎస్. ఆర్. ఆంజనేయులును చింతలపూడి పశువైద్యశాలకి మార్చారు.

కాంతిభద్రపల్లి వ్యవసాయం చూచే ఒక అసిస్టెంట్ కమీషనర్ ఉద్యోగాన్ని రద్దు చేసినందున, ఇంతవరకూ ఆ ఉద్యోగంలో ఉన్న శ్రీ మీర్ లియాఖత్ అలీఖాన్ను, హైదరాబాదులో రాకపోకలవిభాగంలో కాంట్రాక్టరుగా డిప్యూటీ సూపరింటెండెంటుగా నియమించారు, ఈ విభాగం అక్టోబరు 15వ తారీఖుగా మూసివేశారు.

విజయవాడలోని ఫ్యాక్టరీల తనిఖీ ఉద్యోగి శ్రీమతి వి. జయప్రదకు 60 రోజులు నెలవు మంజూరైంది. నెలవు అనంతరం ఆమె తిరిగి అదే ఉద్యోగంలో చేరుతుంది.

పోలీసు డిప్యూటీ కమీషనర్ శ్రీ వి. వెంకటేశ్వరరావుకు అక్టోబరు 8 నుంచి 16 వరకూ నెలవు మంజూరైంది. ఆ తరువాత ఆయన ఉద్యోగం విరమిస్తారు.

ప్రొటోకాల్ అసిస్టెంటు సూపరింటెండెంటు శ్రీ ఎస్. ఆర్. శంకరనారాయణకు ఇదివరకు మంజూరుచేసిన నెలవుతోబాటు అక్టోబరు 31 దాకా మరంతరంగా నెలవు మంజూరు చేశారు.

ఇదివరకు ఉపకార్యదర్శిగా పనిచేసిన శ్రీ జి.గోపాలకృష్ణనాయుడిని మూడేళ్లిపాటు, హైదరాబాదులోని పాలకేంద్రపు శిక్షణ కళాశాలకు రిజిస్ట్రారుగా నియమించడానికి ప్రభుత్వం అంగీకరించింది.

చిత్తూరుజిల్లాలో ప్రస్తుతం శిక్షణ పొందుతున్న అసిస్టెంట్ కలెక్టరు శ్రీ కె. వి. ఎస్. సూర్యనారాయణను, శిక్షణ పూర్తికాగానే రాజమండ్రి డివిజన్ అసిస్టెంటు కలెక్టరుగా నియమించారు.

పెటిలెంట్స్ శాఖ డైరెక్టరు పశుసంవర్ధకాధికారిగా ఉన్న శ్రీ ఎం. ఆదికేశవులు నాయుడిని, మూడు నెలలపాటు శిక్షణకోసం విశాఖపట్నానికి పెటిలెంటు ఉద్యోగానికి బదిలీచేశారు.

శ్రీ జి. రామమూర్తి, నెలవు ముగిసుకొని రాగానే, వ్యవసాయ శాఖ ఉపకార్యదర్శిగా శ్రీ ఎం. ఎం. జేగ్ స్థానే నియమించారు. శ్రీ ఎం. ఎం. జేగ్ను రెవన్యూబోర్డు సంయుక్త కార్యదర్శి శ్రీ కె. వాసుదేవరావు స్థానే నియమించారు. శ్రీ వాసుదేవరావును క్రింది ఉద్యోగానికి మార్చారు.

గుంటూరు జిల్లా కలెక్టరు సహాయాధికారిగా శ్రీ టి. లక్ష్మీపతిని వ్యవసాయశాఖ ఉపకార్యదర్శిగా, శ్రీ కె. కొండలరావు స్థానే నియమించారు. శ్రీ కొండలరావు ఈ నెల 80 వ తేదీనుండి ఉద్యోగం విరమిస్తున్నారు.

వరంగల్ జిల్లా వరసంపేట ప్రాజెక్టు నిర్వహణాధికారి శ్రీ శ్రావణకుమారి యాను హైదరాబాదు తూర్పు మండలానికి ప్రథమశ్రేణి సబ్‌కలెక్టరుగా కాంట్రాక్టుగా నియమించారు.

గుంటూరు న్యాయవాది శ్రీ పి. శాస్త్రులునాయుడిని, గుంటూరుజిల్లా కోర్టు అధికారం చెల్లుబడిఅయ్యే

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఎలెక్ట్రిసిటీశాఖ

ముఖ్యప్రకటన

కర్నూలు, అడిషనల్ రెజిస్ట్రేటర్స్ హోదాలలో ప్రస్తుతము వుంటున్న సివిల్ మరియు ఇన్‌కంట్యాక్స్ సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము కర్నూలునందు 21-10-57 తేదీ మధ్యాహ్నమునుండి మూసివేయబడి 30-10-57 తేదీ ఉదయమునుండి హైదరాబాదు నందు పని ప్రారంభించును. కాబట్టి 21-10-57 తేదీకి దరిమిలా యీ ఆఫీసుకు పంపదలచిన ఉత్తరములన్నియు యీ క్రింది అడ్రసుకు పంప గోరడమైనది.

సూపరింటెండింగ్ ఇంజనీరు,
సివిల్ అండ్ ఇన్‌కంట్యాక్స్
ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు.
చెల్లాలిపా (కెరుకు)
కైరతాబాద్ పోస్టు.
హైదరాబాద్ -4.

ఎం.సి. సంపత్ అయ్యంగార్
సూపరింటెండింగ్ ఇంజనీరు.
సివిల్ అండ్ ఇన్‌కంట్యాక్స్
ఆంధ్రప్రదేశ్, కర్నూలు.

పలాసాతాలూకాను ఏర్పాటు చెయ్యాలి

రెవెన్యూమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాదు, అక్టోబరు 17: పలాసా, హీరమండలం ప్రాంతాలను కలిపి పలాసా తాలూకాను ఏర్పాటు చేయవలసినదిగా రెవెన్యూ మంత్రి శ్రీ కళాలవెంకటరావుకు పలాసా పంచాయతీ అధ్యక్షుడు శ్రీ డి. ఎల్. రాజు, శ్రీ పి. ఆర్. కె. మూర్తి విజ్ఞప్తిచేశారు.

పలాసాలోని ఎస్టేట్ మేనేజరు కార్యాలయాన్ని తహసీల్దారు కార్యాలయంగానూ, హీరమండలంలోని ఎస్టేట్ అసిస్టెంట్ మేనేజరు కార్యాలయాన్ని డిప్యూటీ తహసీల్దారు కార్యాలయంగానూ మార్చవలసినదిగా విజ్ఞప్తిలోనూచించారు. పలాసాలోని ఎస్టేట్ మేనేజరు కార్యాలయాన్నీ, హీరమండలంలోని ఎస్టేట్ అసిస్టెంట్ మేనేజరు కార్యాలయాన్నీ, కలిపి శ్రీకాకుళం రెవన్యూడివిజన్‌లో వాటిని చేర్చాలనే ఏర్పాటుపట్ల శ్రీ రాజు ఆందోళన ప్రకటించారు.

చేతి పరిశ్రమల వారోత్సవం

హైదరాబాదు, అక్టోబర్ 18: చేతి పరిశ్రమల వారోత్సవం చేయనుంటూ నవంబరు 2వ ప్రారంభమవుతుంది. చేతితో తయారైన వస్తువులంటే ప్రజలలో ఎక్కువ ఆదరణ కలిగేటట్లు చేయాలని ఈ ఉత్సవం లక్ష్యం. నిరుడు మండలేడు మూడా ఇలాగే చేశారు. వ్యాప్తంగా ఉత్సవం జరిపారు.

ఈ ఉత్సవం సందర్భంలో హైదరాబాదులో ముకరంజాహిల్లోడు వద్ద మైదానంలో చేతి వస్తువుల ప్రదర్శనం ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో 14 విభాగాలుంటాయి. ప్రతిఒక్క విభాగంలో మేలిరకం వస్తువులు ఇస్తారు. మొదటి బహుమతి 100 రెండవ బహుమతి 50. ఇవిగాక ఉత్తమమైన వస్తువులకు మొదటి బహుమతిగా రు 800 రెండవ బహుమతిగా రు 200 ఇస్తారు.

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం

హైదరాబాదు, అక్టోబరు 17: రాష్ట్ర కేంద్ర గ్రంథాలయానికి సెప్టెంబరు నెలలో మొత్తం 880 మంది సభ్యులు వచ్చారు. వారికి 8107 గ్రంథాలు ఇచ్చారు. ఆ నెలలో గ్రంథాలయంలో మొత్తం 22,480 మందికి 18,790 గ్రంథాలు ఇచ్చారు. బాలల విభాగంలో 1730 మందికి 1500 పుస్తకాలు ఇచ్చారు.

అక్రమ నేరారోపణకు ఆక్షేపణ

హైదరాబాదు, అక్టోబరు 17: మద్య నిషేధచట్టం నిబంధనలను ఉల్లంఘించిందని లక్ష్మీధరసమ్మపై పోలీసులు నేరం ఆరోపించగా చెర్కాలి సబ్ మేజిస్ట్రేట్ ఆమె నిర్దోషి అని తీర్పు చెప్పారు. ఆమె స్వస్థానం కోటబుగ్గ. తదుపరి అక్రమముగా నేరంఆరోపించినందుకు ఆక్షేపణగా ఆమె ప్రాయోపవేశం చేస్తోంది.

ప్రాంతాలకు రిసీవరుగా నియమించారు. ఇంతవరకూ ఈ పదవిలోఉన్న శ్రీ ఎం. జగన్నాథరావు పోంపేట ప్రథమశ్రేణి జ్యూడియల్ మేజిస్ట్రేటుగా నియమించారు.

కాస్త్రులు నాయుడు ఉద్యోగంలో చేరేంతవరకూ గుంటూరు జిల్లా కోర్టు సిరస్తదారు రిసీవరుగా పనిచేస్తారు.

శ్రీ వి. రంగయ్యారెడ్డిని శ్రీకాకుళం జిల్లాలో రెండవ తరగతి మేజిస్ట్రేటుగా నియమించారు.

సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు (ఏలూరు) శ్రీ హెచ్. వెంకటరావును నెల్లూరు (దక్షిణం) సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారుగా శ్రీ కోనయ్య స్థానే నియమించారు. శ్రీ కోనయ్య ఇంతవరకూ నెల్లూరు (ఉత్తరం) డిప్యూటీ రిజిస్ట్రారుగా ఉంటూ, అదనంగా ఈ పని కూడా చూస్తున్నారు.

భీమవరం సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ కె. వెంకట్రామయ్య తన ఉద్యోగంతోపాటు అదనంగా ఏలూరు సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ ఉద్యోగాన్ని కూడా నిర్వహిస్తారు. ఇందుకు అదనంగా ప్రతిఫలమేమీ ఉండదు.

తిరుపతి సహకారసంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ డి. నారాయణయ్యనాయుడిని హైదరాబాదు సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారుగా శ్రీ జె. వి. సుబ్బారావు స్థానే నియమించారు.

కర్నూలు ప్రాంతీయ మార్కెటింగ్ ఉద్యోగి (చేపేతి పరిక్రమ) శ్రీ సుబ్బరామయ్యను తిరుపతికి సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ గా శ్రీ డి. నారాయణయ్యస్థానే బదిలీ చేశారు.

హైదరాబాదు సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ జె. వి. సుబ్బారావును, కర్నూలుకు ప్రాంతీయ మార్కెటింగ్ ఉద్యోగిగా నియమించారు.

రాజమండ్రి సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ యు. వి. గోపాలరావును, తిరుపతి సహకార కేంద్రసంస్థకు ప్రధానాధ్యాపకుడుగా శ్రీ జి. వెంకటేశయ్యస్థానే నియమించారు.

కాకినాడ సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ జి. వి. వి. నారాయణరావు, రాజమండ్రిసహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు ఉద్యోగాన్ని కూడా అదనంగా నిర్వహిస్తారు.

అత్తిలి వాణిజ్యమండలి వార్షికోత్సవం

అత్తిలి, అక్టోబరు 17: వాణిజ్యమండలి తృతీయ వార్షికోత్సవం నేడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతన జరిగింది. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు సభను ప్రారంభించారు.

శ్రీ పందిపాటి వెంకటనారాయణ, శ్రీ కమ్ముల సుబ్బయ్య, శ్రీ గాదె వెంకయ్య, వర్తకుల ఇబ్బందులను ఆర్థిక మంత్రికి విన్నవించారు. శ్రీ మద్దాల బాపిరాజు స్వాగతపత్రం చదివారు. శ్రీ దామిశెట్టి నాగభూషణం నివేదిక చదివారు.

వర్తకుల కోర్కెలను సానుభూతితో పరిశీలించగలమని మంత్రి హామీ నిచ్చారు. శ్రీ దాడి మాణిక్యం వందన మర్పించారు.

ఉదయం ప్రతినిధుల సమావేశం జరిగింది. శ్రీ వంగా నరసయ్య వరాశ ప్రతిష్ట జరిపారు.

శ్రీ కాశర్ల భోమన్న అధ్యక్షత వహించారు. శ్రీ మాయగ్రీవరావు సభను ప్రారంభించారు.

బంగారుదుంపలు, నీరుల్లి, పైపన్ను రద్దుచేయాలని, అన్ని రకాల వస్తువులపై ఒకేరకపు పన్ను విధించాలనీ, కోరుతూ తీర్మానాలు చేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు ఒకే గ్రామోద్యోగి సంఘం

ఖమ్మంమెట్టు, అక్టోబరు 16: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికంతటికీ ఒక గ్రామోద్యోగి సంఘం ఉండటం అవసరమనీ, అందువల్ల తెలంగాణా గ్రామోద్యోగి సంఘం తన ప్రాంతీయ ప్రతిపత్తిని కోల్పోకుండా ఆంధ్ర గ్రామోద్యోగి సంఘంతో విలీనంకావాలనీ ఇటీవల ఇక్కడ సమావేశమైన తెలంగాణా సంఘ కార్యవర్గం తీర్మానించింది.

ఈ సమావేశానికి పూర్వం శ్రీ కందిబండ రంగారావు అధ్యక్షతన మరొక సభ జరిగింది. దీనికి కార్యవర్గ సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులు హాజరయ్యారు. సభాధ్యక్షుడు గ్రామోద్యోగుల సమస్యలనుగూర్చి, వాటి పరిష్కారానికి విశ్వసత్యంతో ఆంధ్రోద్యమ జరపవలసిన అవసరాన్ని గూర్చి, వివరించారు. తదుపరి శ్రీ బొడ్డుపాటి పూర్ణసుందరరావు పంపిన సందేశాన్ని సభికులకు వినిపించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర రాయలసీమ ప్రాంతాలలోని గ్రామోద్యోగుల పరిస్థితులను విచారించటానికి మాత్రమే దర్యాప్తు సంఘాన్ని నియమించి, తెలంగాణా గ్రామోద్యోగులపట్ల నిరాదరణ చూపిందనీ, గ్రామపరిపాలన, కాలానికి తగినట్లు మార్పుచెందకపోవటంతోపాటు, గ్రామోద్యోగుల శ్రేయస్సు తగిన ప్రతిఫలం లభించటంలేదనీ, కార్యవర్గం విమర్శించింది. తక్కువ ఖర్చుతో పనులు జరుపుటకు ప్రతిఫలంగా ప్రస్తుతం ప్రకటించినట్లు నూటికి అర్థరూపాయికాక, రూపాయికి అణా చొప్పున గ్రామోద్యోగులకు ముట్టచెప్పాలనీ, తెలంగాణా గ్రామసాళ్లుగా పనిచేస్తున్న సేవకసింధీలకు లోగడ ఇచ్చిన ఇనాంభూములను వారికి అప్పగించాలనీ, సమావేశం కోరింది.

ఇరా ప్రాజెక్టు నీరుడీసంఘాన్ని తెలంగాణా గ్రామోద్యోగుల సంఘానికి అనుబంధ సంస్థగా చేర్చుకుని, ఆ సంఘంలోనివారికి సమాన ప్రాధాన్యత కల్పించాలనీ, 1958 జనవరి మాసాంతాన తెలంగాణా గ్రామోద్యోగుల మహాసభను జరిపించాలనీ కార్యవర్గం తీర్మానించింది. గ్రామోద్యోగుల సంఘానికి వ్యతిరేక ప్రచారం సాగిస్తున్న కొందరు కార్యవర్గ సభ్యులను పదవులనుండి తొలగించి, వారిస్థానాలలో మరికొందరిని నియమించేందుకు సమావేశం అధ్యక్షునకు అధికారం ఇచ్చింది. (స్వ. వి.)

మాజీ సైనికుల కుటుంబాలకు సహాయం

హైదరాబాదు, అక్టోబరు 18: నగర సైనిక సహాయనిధి నిర్వహణసంఘం ఈ రోజున శ్రీ మతి మెహదీనవాజ్ అధ్యక్షతన సమావేశమై 58 మాజీ సైనికులకు కుటుంబాలకు రు 8215 ధనం మంజూరుచేసింది.

ధన సహాయంకోసం మొత్తం 67దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తు దారులలో మాజీ సైనికులు, వారి కుటుంబీకులు ఉన్నారు. ధనసహాయం పొందిన వారిలో 14 మంది తీవ్ర వ్యాధితో బాధపడుతున్నారు. మిగతావారు కుటుంబ ఖర్చులకోసం సహాయం కోరారు.

విజయవాడ అల్యూమినమ్ కార్మిక సంఘం

హైదరాబాదు, అక్టోబరు 17: విజయవాడలోని అల్యూమినియమ్ కార్మిక సంఘాన్ని కార్మిక సంఘాల చట్టం ప్రకారం నమోదుచేశారు. ఈ సంఘానికి క్రియుతులు భాస్కరరాజు రామారావు, ఉప్పలపాటి రామచంద్రరాజుగారలు అధ్యక్షకార్యదర్శులు.

హైదరాబాదులో కావ్యగానం

హైదరాబాదు, అక్టోబరు 17: నానక్‌రామ్ భగవాన్‌దాస్ సైన్సు కళాశాలలో శ్రీ సూరేంద్రనాథ భట్టాచార్యుడు ఈ నెల 15వ తేదీన తమహిందీ, ఇంగ్లీషు రచనలను కావ్యగానంచేశారు. శ్రీ భట్టాచార్యుడును సదస్యులకు పరిచయంచేస్తూ ఇటీవల ఆయన చిత్రకారుడుగా కూడా తయారైనారని కళాశాల ప్రధానాధ్యాపకుడు డాక్టరు వంశీధర విద్యాలంకార్ చెప్పారు. శ్రీ భట్టాచార్యుడు వేసిన బొమ్మల ప్రదర్శనం ఇటీవల ఇక్కడ జరిగింది.

"గ్రామదానోద్యమం రంగాకు అర్థంకాలేదు"

ఇది రైతును కూలీగా మార్చే ఉద్యమంకాదని భావే వివరణ

చెంగుచూరు, అక్టోబరు 18:— "ప్రభుత్వాలు సంకల్పించిన భూమి సంస్కరణలకు గ్రామదాన భుద్యమం విరుద్ధమైంది కాదని ఆచార్య వినోబాభావే ఇవ్వాళ ఇక్కడ అన్నారు.

"అల్లా అయినట్లయితే యల్వాల్ మహాసభ గ్రామదాన భుద్యమం లక్ష్యాన్ని అంగీకరించి భుంజేదికాదు. ఆ మహాసభలో పాల్గొన్న నాయకులు ప్రభుత్వాలు సంకల్పించిన భూసంస్కరణలకు గ్రామదాన భుద్యమం అటంకం కాదని అంగీకరించారు." అని భావే పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

"నేను మొదలెట్టిన భుద్యమం భావవాదం కాదు. అది వాస్తవికవాదం. కాలానుగుణమైన కోర్కెనే ప్రచారం చేస్తున్నాను. ప్రధానమంత్రి కూడా గ్రామదాన భుద్యమానికి స్థిరత్వం ఏర్పడిందని చెప్పారు. నెహ్రూ వేదాంతి కాదుగదా" అని ఆచార్య వినోబా అన్నారు.

గ్రామదాన భుద్యమానికి ఆచార్యరంగా వ్యతిరేకతను గూర్చి చెపుతూ భుద్యమం అంతరార్థమును అర్థం చేసుకున్న ముక్కాలకు తీరిన కాంగ్రెసువాది ఎవరూ వ్యతిరేకంగా చెప్పరని వినోబాజీ చెప్పారు.

"గ్రామదానం భుద్యమంవల్ల రైతులంతా కూలీలుగామారి కొత్తగా ఒక నిర్వాహక తరగతి ఏర్పడుతుందనే భావంలో ఆచార్య రంగా పున్నట్లు కనిపిస్తుంది. అది తప్పుడు అభిప్రాయం. గ్రామదానం రైతుల ఉత్సాహాన్ని, కృషిని చంపదు. అవసరమైతే దానంగా వచ్చిన గ్రామంలోవున్న భూమిని సహకార పద్ధతిని సాగుచేయవచ్చు లేదనుకుంటే ఖండాలుగా విడగొట్టి వ్యవసాయం చేసుకోవచ్చును. సహకార వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేయటం గ్రామదాన భుద్యమం లక్ష్యం కాదు. సహకార సంఘాలద్వారా రైతులకు సహాయం చేయాలనేదే ఈ భుద్యమం లక్ష్యం. భూమి సమస్య క్లిష్టమైంది. ఫలాన పద్ధతిలోనే వుండాలనే పిడివాదం పనికిరాదు" అని వినోబాజీ అన్నారు.

వాళ్ళంతట వాళ్ళు చేయకే గ్రామదాన భుద్యమంద్వారా దేశంలో సమష్టి వ్యవసాయ పద్ధతిని అమలు జరపవచ్చునని ప్రభుత్వాలు గ్రామదాన భుద్యమాన్ని బలపరుస్తున్నాయనే భావం సరియైనది కాదని చెప్పారు.

"భూదానపత్రాలు గూర్చి ప్రభుత్వాలు ఇంకా ఒక నిశ్చయానికి రాలేదు. నైతిక విప్లవానికి, సహకారం పెంపొందటానికి దోహదంచేసే నైతిక శక్తివున్నదని విశ్వసించి గ్రామదాన భుద్యమాన్ని నాయకులంతా మార్చించారు" అని ఆచార్య వినోబాభావే అన్నారు.

రైతులలో సంమీళభావం

డాక్టరు చెన్నారెడ్డి సలహా

యలమంచిలి, అక్టోబరు 18: కులమతతత్వాలకు తావివ్వకుండా సంమీళభావం పెంపొందించుకొని, నిర్దుష్టమైన కార్యక్రమం ప్రకారం కృషిచేస్తేనే రైతుల చిక్కులు పరిష్కారమవుతవని విశాఖజిల్లా చెరుకు ఉత్పత్తిదారుల అయిదవ మహాసభను ప్రారంభిస్తూ భారత కిసాన్ సమ్మేళనం ప్రధాన కార్యదర్శి డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి నిన్న అన్నారు. సభకు కరీంనగరంజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. మాసుమంతరావు అధ్యక్షత వహించారు. దాదాపు మూడువేలమంది రైతులు వచ్చారు. శ్రీయుతులు బీశెట్టి అప్పారావు, మజ్జి పైడయ్యనాయుడు, జి. బి. అప్పారావు కూడా సభకు వచ్చారు.

డాక్టరు చెన్నారెడ్డి, శ్రీ గొతు లచ్చన్న, డి. మాసుమంతరావుగారలకు స్టేజీమీద శ్రీ పప్పల భాస్కరనాయుడు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు గొతు లచ్చన్న, చెన్నారెడ్డిగారలకు జిల్లా చెరుకు ఉత్పత్తిదారుల సంఘం, వ్యవసాయ కూలీ సంఘం రజకసంఘం, తితిదర సంఘాల తరఫున సన్మాన వినతి పత్రాలను సమర్పించారు.

సభికులకు నాయకులను శ్రీ బీశెట్టి అప్పారావు పరిచయం చేశారు. ఈ ప్రాంతంలో మరొక చక్కెర ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం అవసరమన్నారు.

ప్రస్తుతం జిల్లానికి గిట్టుబాటు ధర లేదు. కనుక పండించే చెరుకును చక్కెర ఫ్యాక్టరీలకు ఇవ్వడమే గత్యంతరమని డాక్టరు చెన్నారెడ్డి వివరించారు. సహకార క్రయవిక్రయ సంఘాలను ఏర్పాటుచేసి, గిడ్డంగులను నిర్మించి రైతులకు కావలసిన సహాయమంతా ప్రభుత్వం చేయడం అవసరమన్నారు. వీటన్నింటికీ రైతులందరు సమైక్యం కావడం అత్యవసరమన్నారు.

క్రియుతులు గొట్టిపాటి లుచ్చి అప్పారావు, డబ్బీరు భారతరావు గారలు ప్రసంగించిన తరువాత శ్రీ గొతు లచ్చన్న ఇట్లా చెప్పారు: "చెరకు ఫ్యాక్టరీల యజమానులకూ రైతులకూ సమ్మేళనం పెంపొందడానికి బదులు ద్వేషం ఎక్కువవుతోంది. రైతులలో సంఘీభావం లోపించడమే దీనికి కారణం. ఐక్యతను పెంపొందించుకోవాలి. అనవసర విద్వేషాలను విస్మరించి, త్యాగదృష్టితో తమ సంఘాలను రైతులు పటిష్టం చేసుకుంటేనే వారి కోరికలు నెరవేరుతవి."

సభికు లడిగిన ప్రశ్నలకు క్రియుతులు లచ్చన్న, బుచ్చి అప్పారావు గారలు జవాబులు చెప్పారు.

ఈ తాలూకాలో మరొక చక్కెర ఫ్యాక్టరీని ఏర్పాటుచేసే సమస్యను పరిశీలించేందుకు ప్రత్యేకోద్యోగిని నియమించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు. చెల్లం తయారుచేసే రైతులను అమ్మకం పన్ను నుంచి మినహాయించవలసినదిగా కోరారు. ఎరువులనూ, వ్యవసాయ పరికరాలనూ సహకార సంఘాల ద్వారా సప్లయి చేయించవలసినదిగా కోరారు. జిల్లా చెరుకు ఉత్పత్తిదారుల సంఘానికి ఈక్రింది కార్యవర్గం ఎన్నికైనారు: అధ్యక్షుడు-శ్రీ వి. వి. రమణ. ఉపాధ్యక్షులు-శ్రీయుతులు కె. వి. రామేశం, పప్పల భాస్కరనాయుడుగారలు. కార్యదర్శులు-శ్రీయుతులు వి. సూర్యనారాయణరాజు, పి. కన్నయ్యనాయుడుగారలు. ఇంకా 20 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికైనారు.

రైతుల పురోభివృద్ధికి ప్రణాళికలు ముఖ్యం

అనకాపల్లి, అక్టోబర్ 16: "పంచవర్ష ప్రణాళికల అమలు జరిగితే రైతుల పురోభివృద్ధి సాధ్యమవుతుంది. రైతులు వ్యవసాయం మూలీలపట్ల ఉదారంగా ప్రవర్తించటం అవసరం. కొన్ని రాజకీయపక్షాలు రైతులకు పనికిరాని విధానాలు కల్పించేందుకు తెగిపోని ప్రచారం సాగిస్తున్నాయి. ఈ పక్షాలను అదుపులో ఉంచేందుకు ప్రజలంతా కృషిచెయ్యాలి" అని శాసన సభ్యుడు డా॥ ఎం. చెన్నారెడ్డి నిన్న గాంధీ మార్కెట్టు ఆవరణలో జిల్లా కిసాన్ సమ్మేళనం అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో విజ్ఞప్తిచేశారు.

సభకు శాసనసభ్యుడు శ్రీ గొతు లచ్చన్న అధ్యక్షత వహించారు.

క్రియుతులు చెన్నారెడ్డి, డి. మాసుమంతరావు, టి. పాంజయ్య, గొతు లచ్చన్న ప్రభృతులు నన్ను ఉదయం ఇక్కడకు పంపారు. పట్టణ వర్తక సంఘం, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కోరినమీదట నాయకులు కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొన్నారు. కళాశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ పి. పార్థసారథినాయుడు వారికి స్వాగతం చెప్పి, కళాశాల అభివృద్ధికి సంబంధించిన విషయాలను వివరించారు. సాయంత్రం పురపాలక సంఘం ఏర్పాటు చేసిన సమరోత్సవ సభలో క్రియుతులు లచ్చన్న, చెన్నారెడ్డిగారలకు పౌరసన్మానం జరిగింది.

తదుపరి కిసాన్ సమ్మేళనం యాజమాన్యాన జరిగిన సభలో శ్రీ వి. అప్పారావు, నాయకులకు స్వాగతం చెప్పి, సభికులకు వారిని పరిచయం చేశారు. సభకు పరిసర గ్రామాలనుండి వందలాది రైతులు వచ్చారు.

శ్రీ చెన్నారెడ్డి తమ ప్రసంగంలో ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరిగినందున, ప్రభుత్వం ప్రతిగ్రామంలోను చౌక విక్రయశాలలు ఏర్పాటు చేయటం అవసరమన్నారు. సభాధ్యక్షుడు శ్రీ లచ్చన్నభూ సంస్కరణలను గూర్చి మాట్లాడారు. అనకాపల్లి పట్టణ వెనకబడిన జాతులసంఘం, వ్యవసాయదారుల సంఘం, చిల్లరవర్తకుల సంఘం, నాయీ బ్రాహ్మణ సంఘం, తితిదర సంఘాలు శ్రీ లచ్చన్నకు సన్మాన పత్రాలు సమర్పించాయి. పురపాలక సంఘం నిర్వహిస్తున్న ఆస్పత్రిలో శ్రీ లచ్చన్న స్వర్గీయపిళ్లా పరదేశి నాయుడు చిత్రపటాన్ని, పురపాలక సంఘ భవనంలో శ్రీ చెన్నారెడ్డి స్వర్గీయ చింతా పెదరామమూర్తి పంతులు (మాజీపురపాలక సంఘాధ్యక్షుడు) చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

మైసూర్ శాసన సభ్యుల సంపత్తిదానం

చెంగుచూరు, అక్టోబరు 18: శాసన సభా కాంగ్రెసు పక్షం సభ్యులందరు సంపత్తిదానం క్రింద నెలకు కనీసం రూపాయలు ఇవ్వాలని మైసూరు శాసన సభా కాంగ్రెసుపక్షం నిశ్చయించింది.

ఈవిషయాన్ని విల్లడిస్తూ చెంగుచూరును సర్వోదయ నగరంగా మార్చాలని ఆచార్య వినోబాభావే శాసనసభా సభ్యుల సమావేశంలో సభ్యులను కోరారు.

"నేను రాజకీయకేంద్రం మద్రాసు, నిజాలాన కేంద్రం మధుర, పారిశ్రామిక కేంద్రం అయిన కోయంబత్తూరును చూచాను. చెంగుచూరు రాజకీయ, జ్ఞానపరిక, పారిశ్రామిక కేంద్రమే గాక అంతర్జాతీయ నగరం. అందువల్ల సర్వోదయ సిద్ధాంతాలను పక్షపాతం లేకుండా అనుసరించటానికి ప్రయత్నిస్తున్నాను" అని భావే అన్నారు.

భీమా ఏజంట్ల వర్గీకరణ పథకం

నిరాకరించాలని సంఘాధ్యక్షుని ప్రకటన

హైదరాబాదు, అక్టోబరు 19: ఇటీవల జీవిత భీమా సంస్థ తయారుచేసిన వేతనాలమీద పనిచేసే ఏజంట్ల వర్గీకరణ పథకం, జీతాల ప్రమాణం తమకు అంగీకార యోగ్యంగా లేదని అఖిలభారత జీవిత భీమా ఏజంట్ల సంఘం అధ్యక్షుడు శ్రీ సప్తర్షి చెప్పారు. పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ జీవిత భీమా సంస్థ అయిదు మండలాలకు చెందిన ప్రతినిధులు సమావేశం నవంబరు మూడవ వారంలో జరుగుతుందని తెలియజేశారు.

ధనంకోసం సేవా సంస్థల దరఖాస్తులు

హైదరాబాదు, అక్టోబరు 19: కేంద్ర సంక్షేమ సంస్థనుంచి ధనసహాయానికై రాష్ట్రంలోని వివిధ విచ్ఛిన్న సంఘ సంస్థలు అందజేసే దరఖాస్తులను గురించి ఆలోచించటానికి ఆంధ్రప్రదేశ్ సంఘ సంక్షేమ సంస్థ నవంబరు ఆఖరు వారంలో సమావేశమౌతుంది.

ఈ సంస్థలకు ధనసహాయం రెండు రకాలుగా ఉన్నవి. మొదటిది ఒక ఏడాదికి మరొకటి యిప్పటి ప్రణాళిక కాలానికి అయి ఉన్నవి. ఈ రెండురకాల సహాయానికై విచ్ఛిన్న సంఘ సంక్షేమ సంస్థలు అందజేసే దరఖాస్తులను రాష్ట్ర సంక్షేమ సంఘం ఆలోచించి కేంద్ర సంఘానికి సిఫార్సు చేస్తుంది.

కేంద్ర సంఘం రాజోలు ఫీబరీ లేదా మార్చి నాసాలలో సమావేశమై దేశంలోని వివిధ రాష్ట్ర సంఘాలు చేసిన సిఫార్సులను పరిశీలిస్తుంది. ఈ ధన సహాయం పొందదలచే సంఘ సేవా సంస్థలు తమ దరఖాస్తులను రాష్ట్ర సంఘానికి నవంబరు 15వ తేదీ మించకుండా అందజేయాలి. దరఖాస్తులు సమగ్రాన్ని పత్రాలు హైదరాబాదు ఏసిగార్డు 10-2-2 యందుగల రాష్ట్ర సంఘ సంక్షేమ సంస్థ కార్యాలయం నుంచి బడయవచ్చును.

భీమవరంలో వేదశాస్త్ర పరిషత్తు

భీమవరం, అక్టో 14: శ్రీ సోమేశ్వర స్వామి, జనార్దనస్వామి దేవస్థానంలో నిన్న వేదశాస్త్ర పండితవారికి పరిషన్మహోత్సవం జరిగింది.

సభకు శ్రీ ద

పాకిస్తాన్‌లో ప్రత్యేక నియోజకవర్గాలు

చిక్కులున్నాయని సురావర్దీ హెచ్చరిక

కరాచీ, అక్టోబరు 19: పాకిస్తాన్ అంతటా ప్రత్యేక నియోజకవర్గాలను ప్రవేశపెట్టాలంటూ, కొత్త ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని అనులుజరిపితే తూర్పు పాకిస్తాన్‌లో వివాదాలు, చిక్కులు తప్పవని పాకిస్తాన్ మాజీ ప్రధాని శ్రీ హుసేన్ షహీద్ సురావర్దీ హెచ్చరించారు.

ఈ నియోజకవర్గాల పద్ధతి, ముఖ్యంగా తూర్పు పాకిస్తాన్‌లో మహా ప్రాతినిధ్యం అంశంతో ముడిపడిఉన్నదని ప్రధానమంత్రి బదులుఖాళీ చేసేముందు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ సురావర్దీ అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో ప్రత్యేక నియోజకవర్గాలను ప్రవేశపెడితే, ఆ ప్రాంతం, పాకిస్తాన్‌తో, రెగ్రెంపులు చేసుకోవచ్చునన్న మాట కేంద్ర మంత్రి ప్రకటనను, పిరి దృష్టికి తీసుకురాగా, 'రెగ్రెంపులు అనేది పెద్దమాట. దాని వల్ల అనేక తగాదాలు, చిక్కులు ఉన్నాయనే నేను చెప్తున్నాను. రెగ్రెంపులు విషయమై ఆలోచించేటందుకు అంతమార్గాలు ఎవరైనా ఉంటారని నేనన్నకోసు' అని వీరు తెలియజేశారు.

పశ్చిమ పాకిస్తాన్ విభజన, ప్రత్యేక నియోజకవర్గాల ప్రవేశాల విషయమై కొత్తమంత్రివర్గం చేసిన నిర్ణయాలను శ్రీ సురావర్దీ తీవ్రంగావ్యతిరేకించారు.

చౌదరీమహమ్మదాలీచే స్వతంత్రులవర్గం ఏర్పాటు

ఇంతకుముందు మరో మాజీప్రధాని శ్రీ చౌధరీమహమ్మదాలీ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, పాకిస్తాన్ పార్లమెంటులో స్వతంత్ర సభ్యులతో ఒక ప్రత్యేకవర్గాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. ఈ వర్గంలో అయిదుగురు సభ్యులున్నారనీ, త్వరలో యిదొక రాజకీయపక్షంగా రూపొందుతుందనీ శ్రీ మహమ్మదాలీ తెలియజేశారు. పశ్చిమ పాకిస్తాన్ ఏకీకరణ, స్థైర్యం, ఆత్మ విశ్వాసాలతో సిద్ధించిందనీవీరు హెచ్చరించారు.

శ్రీ సురావర్దీ, తాము ప్రధాని పదవి నుంచి పోవటానికి వారితీసిన సంఘటనలను పత్రికలవారికి వివరించారు.

కొత్తమంత్రుల శాఖలు

కొత్తమంత్రులకు ఏ శాఖలనుకేటాయించిందీ, పాకిస్తాన్ ప్రభుత్వం రాత్రి ప్రకటించింది.

శ్రీ బి. బి. చుండ్రిగర్, ప్రధాన మంత్రి ఆర్థిక వ్యవహారాలు, కార్మిక శాఖ, నిర్మాణాలు. మాలిక్ ఫిరోజ్ ఖాన్‌నూన్, విదేశాంగ వ్యవహారాలు, కామన్వెల్త్ సంబంధాలు. షయ్యద్ అంజాదాలీ, ఆర్థికశాఖ, మియాన్ ముంతాజ్ మహమ్మద్ ఖాన్ దౌలతానా, రక్షణశాఖ, ముజఫర్ అలీఖాన్ కిజిల్‌బాష్, పరిశ్రమలు. ఫజ్లుర్ రహ్మాన్, వాణిజ్యము, న్యాయశాఖలు, మీర్ నూరుల్‌అలీఖాన్ తాలూర్, జేయింగ్ శాఖ. మియాన్ అఫాల్ షాసంస్థానాలు పరిశీలించు ప్రాంతాల సమాచారశాఖలు. యూసుఫ్ హరూన్, కాశ్మీర్, పార్లమెంటరీ వ్యవహారాలు, అక్బర్ రహ్మాన్ ఖాన్, విద్య. అబ్దుల్ లతీఫ్ బిశ్వాస్, ఆహార వ్యవసాయశాఖలు. అబ్దుల్ అలీమ్, పునరావాస శాఖ. సైస్ హుద్దీన్ హుస్సేన్, సంతితిపాలా.

సహాయమంత్రులు శ్రీ ఏ. కె. దాస్, కోకోమాలాబక్స్‌ఖాన్లకు ఏ శాఖలు యిచ్చేదీ తరువాత ప్రకటిస్తారు.

కొత్తమంత్రివర్గంలో మార్పు

పాక్‌కు ప్రాతినిధ్యంలేదు

ఢాకా, అక్టోబరు 19: బాలుగు పార్టీలతో ఏర్పాటైన చుండ్రిగర్ మంత్రిమండలిలో తూర్పు పాకిస్తానకు ప్రాతినిధ్యంలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అలావూర్ రహ్మాన్ ఖాన్ విమర్శించారు.

తూర్పు పాకిస్తాన్‌లోని అవామీలీగ్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కేంద్రం ఏదైనా పన్నాగం పన్నితే, కేంద్ర ప్రభుత్వమే పతనం అవుతుందని వీరు హెచ్చరించారు.

నూన్ ప్రమాణ స్వీకారం

న్యూయార్క్, అక్టోబరు 19: మాలిక్ ఫిరోజ్ ఖాన్‌నూన్‌కు పాకిస్తాన్ విదేశాంగమంత్రిగా యివాళ ప్రమాణం చేశారు.

సమితిలో పాకిస్తాన్ శాశ్వతప్రతినిధి శ్రీ జి. అహ్మద్, శ్రీ నూన్‌చేత ప్రమాణం చేయించారు.

బ్రిటన్‌కు వచ్చేయేడు ఐక్ ప్రయాణం

లండన్, అక్టోబరు 18: అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ వచ్చేయేడు బ్రిటన్ సందర్శించడానికి, బ్రిటిష్‌రాణి ఆహ్వానాన్ని అంగీకరించారని ఈ ఉదయం డెయిలీ ఎక్స్‌ప్రెస్ పత్రిక ప్రచురించింది. బ్రిటిష్‌రాణి వాషింగ్టన్‌లో ఉన్న సమయంలోనే యీ విషయంపై అధికార ప్రకటన వెలువడుతుందట.

అయితే రాణి, ఇంతసుటుకు లాంఛనంగా ఐసెన్‌హోవరుకు ఆహ్వానం అందచేయలేదని, మామూలు సంప్రదింపుల సందర్భంలో తమ దేశానికి రావలసిందని అడిగి వుండవచ్చునని వాషింగ్టన్ వర్గాలద్వారా తెలిసింది.

ఫ్రెంచి మంత్రివర్గ నిర్మాణం

షూమాన్‌కు ఆహ్వానం

పారిస్, అక్టోబరు 19: అన్ని రాజకీయ పక్షాలకు అంగీకారయోగ్యమైన ఆర్థిక కార్యక్రమం రూపొందించవలసినదని ఫ్రాన్స్ అధ్యక్షుడు శ్రీ రెనీ కోటీ ఈరోజు జాన్ శ్రీ రాబర్ట్ షూమాన్‌ను కోరారు.

పాపులర్ రిపబ్లికన్ (కాథలిక్) ఉద్యమానికి నాయకుడు అయిన శ్రీ షూమాన్ ద్వితీయ ప్రపంచయుద్ధానంతరం రెండుసార్లు ప్రధానమంత్రిగా వ్యవహరించారు. కొలది గంటలలోనే తానొక కార్యక్రమం రూపొందించవలసిన అగత్యం ఉన్నదని ఆయన పత్రికా విలేఖరులతో చెప్పారు.

మూడవ మంత్రివర్గం నిర్మించడానికి అధ్యక్షుని ఆహ్వానంపై కన్సర్వేటివ్ నాయకుడు శ్రీ ఆంటోయిన్ పినేచేసిన ప్రయత్నం విఫలమైనది. తరువాత మంత్రివర్గం నిర్మించమని అధ్యక్షుడు శ్రీ కోటీ శ్రీ షూమాన్‌ను ఆహ్వానించారు. శ్రీ మారిస్ బూర్జెస్ మానోరీ నాయకత్వం క్రిందవున్న మంత్రివర్గం ఆల్జీరియా సంస్కరణల బిల్లుపై పెట్టిన ఓటు 80-వ తేదిని విగిపోయినది.

మురికి ప్రాంతాల నిర్మూలన

అమెరికా ప్రవీణులచే శిక్షణ ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబరు 19: మురికి ప్రాంతాల నిర్మూలన క్రమ పద్ధతిలో పట్టణాల నిర్మాణం విషయంలో పలహా ఇచ్చేందుకు ఐదారుగురు ప్రవీణులు అమెరికానుండి ఇక్కడకు వస్తారనీ, ఈవిషయంలో శిక్షణ ఇచ్చే పథకాన్ని ఫోర్డ్ సంస్థతో భారతదేశం రూపొందించుకొన్నదనీ ఢిల్లీలోని మురికి ప్రాంతాల పరిశుభ్రతకు కృషి చేసే లోక్ కళ్యాణ సమితి సంచార ఆసుపత్రిని ప్రారంభిస్తూ ప్రధాని నెహ్రూ తెలిపారు.

మురికి ప్రాంతాలను నిర్మూలించడం ఒక క్రమ పద్ధతిలో, దూర దృష్టితో జరగాలన్నారు.

జపాన్ పర్యటనను ప్రస్తావించి, గ్రామీణ పరిశ్రమలలో గాని, మరో చోటగాని జపాన్ ప్రజలు సాధారణ పదార్థంతో అత్యంతరమ్యము, ఉపయోగకరము అయిన వస్తువులనతయారు చేస్తారనీ, ఈవిధానాన్ని మనదేశ ప్రజలు కూడా నేర్చుకోవాలనీ అన్నారు.

చేతి పనుల వారోత్సవాలు

రూపాయకు 10 నయాపైసలు తగ్గింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 19: వచ్చేనెల 2 నుండి 8వ తేదీవరకూ భారతదేశం అంతటా చేతి పనుల వారోత్సవాలు జరుగుతాయి. చేతితో తయారుచేసిన వస్తువుల ప్రదర్శనలు, పనివారి సమావేశాలు ఈ సందర్భంలో ఏర్పాటు చేస్తారు. ఈ వారంలో కొనే వస్తువులపై వివిధచేతిపనుల అమ్మకశాలలలోను రూపాయకు పదియవ పైసలు తగ్గిస్తారు.

ఈ వారోత్సవాల ఏర్పాటుకుగాను భారతప్రభుత్వం వివిధ రాష్ట్రాలకూ సుమారు రెండులక్షల రూపాయలను కేటాయించింది.

హైదరాబాదులో ఏర్పాట్లు

హైదరాబాదు, అక్టోబరు 19:— తృతీయ అఖిల భారత చేతిపనుల వారోత్సవాలు నవంబరు రెండవ తేదీ నుంచీ ప్రారంభమవుతవి. ఆంధ్రప్రదేశ్‌లో చేతిపనులలో తయారయ్యేవస్తువుల ప్రదర్శనను ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చెయ్యాలని పరిశ్రమలశాఖ సంకల్పించింది. ప్రదర్శనలో ఈక్రింది విభాగాలుంటవి: ఆటవస్తువులూ, ఆట బొమ్మలూ, తివాచీలూ, ప్రింటెడ్ వస్త్రాలూ, దంతం, కొమ్ము, మంచి గంధం చెక్కతో చేసిన వస్తువులూ, గాజులూ, పూసలవంటి నగలూ, కంచు ఇత్తడి సామానులూ, అల్లికపనులూ, తోలువస్తువులూ, మృణ్మయపాత్రలూ కొయ్యసామానులూ ఇంకా ఇతరవస్తువులూ. మొత్తం ఈ పథ్నాలుగువిభాగాలలో ప్రదర్శనకువచ్చే వస్తువులలో మంచివస్తువులకు మొత్తం రు 2,100 బహుమతులు ఇస్తారు. ప్రతి విభాగంలోనూ మొదటి బహుమతి రు 100; రెండవ బహుమతి రు 50. ఇవికాక ప్రదర్శన మంటపాలలోనూ ఉత్తమమైనవని పరిగణించే వస్తువులలో మొదటి దానికి రు 300, రెండవదానికి రు 200 బహుమతిగా ఇస్తారు. ప్రదర్శనకు సంబంధించిన వివరాలనూ, నిబంధనలనూ ప్రభుత్వం ప్రకటించింది.

రు 6 లక్షల దొంగబంగారం స్వాధీనం

కళింగోట, అక్టోబరు 19: ఒక అరబ్ దేశంనుండి పండ్లతో వచ్చిన నౌకను పోదాచేసి ఆరులక్షల రూపాయల విలువగల రు 910 తులాల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసికొన్నారు. ఈ రోజు పోదా ఇక్కడకు వాలుగు మైళ్ళలోని చేపూర్‌లో జరిగింది. ఈ నెల 15వ తేదీ నుండి కళ్ళికోటలో పోదాచేసి పదిలక్షల రూపాయల విలువగల బంగారాన్ని స్వాధీనపరచుకొన్నారు. ఈ నౌకలోని వివిధ భాగాలక్రింద ఈ బంగారాన్ని రు 598 ముక్కలుచేసి దాచారు.

సంఘానికీ, వ్యక్తికీ గల సంబంధాలు

విశ్వవిద్యాలయాలకు ఆదారమని దేశ్‌ముఖ్

అన్నామలైనగర్, అక్టోబరు 19: సంఘానికీ, వ్యక్తికీ గల సంబంధాలను సరిగా అవగతంచేసికొనడంపైనే విశ్వవిద్యాలయ జీవితం ఆధారపడిఉందనీ, అప్పుడే విశ్వవిద్యాలయాలు సమర్థవంతంగా పనిచేయగలవనీ అన్నామలై విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసం ఇస్తూ విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయ సంఘాధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ అన్నారు.

వ్యక్తి స్వాతంత్ర్యానికి మూలమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అనులలో ఉంటే దేశాలలో ముఖ్యంగా ఈ మూలాలను అవగతం చేసికోవాలన్నారు. 'ఫ్రెంచి విప్లవంనుండి నేర్చుకొన్న 'స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం' పదాలను ప్రస్తావించి, సౌభ్రాతృత్వానికి పూర్వం ఉన్న మన్నన లేదన్నారు. స్వాతంత్ర్యం, సమానత్వాలను సులభంగానే అర్థంచేసికొని, ఆచరణలో పెట్టవచ్చు కాని సౌభ్రాతృత్వానికి పరిధి నిర్ణయించడం లేశక కాదన్నారు. ఇప్పుడీ పదాన్ని ఒక జాతిని ఉద్దేశించి ఉపయోగిస్తున్నారనీ, దీనిని అత్యల్ప పరిమితిలో వాడుతున్నారనీ ఆయన అన్నారు. ఐతే ఈ సౌభ్రాతృత్వాన్ని నిజంగా సాధించక లేక పోవడమే ప్రస్తుతం ఉన్న ప్రమాదం అన్నారు. ఇతరులకు ఎంత హాని కలిగినా స్వలాభంకోసం కాపట్యతయ పద్ధతులు ఉన్నాయన్నారు.

విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయ సంఘంతో సంప్రదించకుండా రాజకీయ కారణాలతో అనేక విశ్వవిద్యాలయాలను నెలకొల్పుతున్నారనీ, రాష్ట్ర పునర్నిర్మాణం తరువాత 260 లక్షల ప్రజలు గల ఒక రాష్ట్రంలో నాలుగు విశ్వవిద్యాలయాలున్నాయనీ, వీటిలో ఒక్కటే ఏర్పాటులో గాని, నిర్వహణలో గాని సరిగా లేవనీ అన్నారు. విద్యార్థులకు హాస్టల్ వసతి గల విశ్వవిద్యాలయాలను సహకారాలతో నెలకొల్పడంవల్ల రాగల ప్రమాదాలను కూడా ఆయన వివరించారు. ఇందువల్ల గ్రామాల అవసరాలతో విద్యార్థులకు సంబంధం ఉండదనీ, ఐతేపూర్తిగా మారుమూల ప్రాంతాలలో నెలకొల్పడం వల్ల రాష్ట్రానికి దూరం కావలసి వస్తుందనీ అన్నారు.

ఈ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శ్రీ పి.వి. రాజమన్నార్ శ్రీ దేశ్‌ముఖ్‌కు 'సాహిత్యకోవిద' గౌరవ పట్టం ఇచ్చారు. అంతకుముందు ఈ విశ్వవిద్యాలయ ప్రో ఛాన్సలర్ రాజా సుత్తియ్య చెట్టియార్ శ్రీ రాజమన్నార్‌కు సాహిత్యకోవిద గౌరవం ఇచ్చి గౌరవించారు.

ప్రతిపక్షాల కలయిక

బోల్షివిక్ పార్టీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 19: కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వాన్ని చేపట్టేందుకు అభ్యుదయ పక్షాలన్నీ ఏకం కావాలనీ, అప్పుడే దేశంలో ప్రజాస్వామ్య, పౌరహక్కులను నెలకొల్పడం జరుగుతుందనీ భారత కమ్యూనిస్టు పార్టీ విధాన ప్రకటనలో పేర్కొంది. ఈ నెల 15 నుండి 17 వరకూ ఈ పార్టీ తృతీయ మహాసభ రహస్యంగా జరిగింది.

ఈ పార్టీలో బిడు వేలమంది సభ్యులున్నారు. బీహార్, అస్సాం, పశ్చిమ బెంగాల్‌లలో కొన్ని కార్మికసంఘాలు ఈ పార్టీ ఆధీనంలో ఉన్నాయి. గత ఎన్నికలలో పార్లమెంటుకు, శాసనసభలకూ కొంత మంది అభ్యర్థులను ఈ పార్టీ నిలబెట్టింది కాని ఒక్క స్థానం కూడా రాలేదు.

మధ్యప్రదేశ్‌లో స్థితికి కేంద్రం ఆందోళన

రాయ్‌పూర్, అక్టోబర్ 19: మధ్యప్రదేశ్‌లో వర్షాలు లేనందువల్ల కేంద్ర ప్రభుత్వం ఆందోళన చెందుతోందనీ, పరిస్థితిని ప్రభుత్వం ఎదుర్కొంటుందనీ కాంగ్రెసు కమ్యూనిస్టు పక్షాలు వేరువేరుగా ఏర్పాటుచేసిన ప్రదర్శనలలో మాట్లాడుతూ మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ కట్జూ అన్నారు.

పంజాబ్ నేపాల్‌లలో ధాన్యాల ఎగుమతికి స్వస్తి

పంజాబ్ నుండి బియ్యం ఎగుమతిని ప్రభుత్వం నిషేధించిందని రాష్ట్ర ఆహార శాఖామంత్రి శ్రీ మోహన్‌లాల్ చండీఘర్‌లో తెలిపారు. ఇక్కడి మిగులు బియ్యాన్ని దేశంలోని లోటు ప్రాంతాలకు సరఫరా చేయడంలో కేంద్రానికి సహాయం చేయడం జరుగుతుందన్నారు.

నేపాల్ నుండి ఆహార ధాన్యాల ఎగుమతులను పూర్తిగా నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. వర్షాభావంవల్ల ఈ దేశంలో పంటలు దెబ్బతిన్నాయి.

పంజాబ్‌లో నెహ్రూ పర్యటన

చండీఘర్, అక్టోబర్ 19: నవంబరు 9వ తేదినుండి రెండు రోజులపాటు ప్రధాని నెహ్రూ పంజాబ్‌లో పర్యటిస్తారని అధికారపూర్వకంగా తెలిపింది. శ్రీ నెహ్రూ భిక్రానంగల్ ప్రాజెక్టునుకూడా చూస్తారు.

చిక్కుడ్‌పల్లిలో దొంగల బెడద

దీపాలు లేవు; టెలిఫోన్ సౌకర్యాల కొరత

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, అక్టోబరు 19: హైదరాబాదు నగరపాలక సంఘమూ, విద్యుచ్ఛక్తి శాఖా, టెలిఫోన్ సౌకర్యాల శాఖా తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నందున హైదరాబాదు నగర ప్రాంతమైన చిక్కుడ్‌పల్లి నివాసస్థులు దొంగలూ, దోపిడీదారుల దయా దాక్షిణ్యాలపై ఆధారపడవలసి వస్తోంది. న్యాయవాదులూ, ప్రభుత్వోద్యోగులూ కాపరమైన ఉంటున్న "నిజామనగర్" (కొత్తగా ఇళ్ళు కట్టిన ప్రాంతం)లోని వీధులలో దీపాలు లేవు; టెలిఫోన్ సౌకర్యాలు చాలినన్ని లేవు. తిన్నకులకు చీకటి సహాయ కారి కదా! టెలిఫోన్ కూడా లేకపోతే కాపేసిన సొత్తును నిదానంగా అవతలికి చేరవేసుకోవచ్చు. వీటికి తోడు నిజామనగర్‌కు ఒక వైపు సంతా బురదప్రాంతం. అందుకే దానికి 'చిక్కుడ్ పల్లి' అని పేరు. అబురద ప్రాంతంలో దొంగలుతూర్పుని, కాపేసుకుపచ్చిన సొత్తును తీరిగా తమలో తాము పంపిణీ చేసుకోవచ్చు. పోలీసు బందోబస్తు అనేది ఆప్రాంతంలో లేనే లేదనవచ్చు.

ఆప్రాంతంలో దొంగతనాలు ఇటీవల మరీ ఎక్కువైనవి. అక్కడ కాపురం ఉంటున్నవారు చాలా కలత పడుతున్నారు.

పోలీస్ ఇన్‌స్పెక్టరు జనరల్ కార్యాలయంలోని ఒక ఉద్యోగి ఇంటిపై ఇటీవల అయిదారుగురు సాయుధులు దండెంగులు దాడి చేసి ఆయనను, ఆయన కుటుంబీకులను కొట్టారు. ఒక కాలిక సంగతి సూత్రంతో పహారా నగలను దోచుకున్నారు. ఇదంతా జరగడానికి ఇరవై ఇరవై అయిదు నిమిషాలు పట్టింది. సూచనించి ఇరుగు పొరుగువారుళ్ళు అక్కడికి వెళ్ళే లేకపోయారు. కొంతమంది వెళ్ళడానికి యత్నించగా దొంగలు తెలివిగా నిరోధించారు. అక్కడికి చేరువలోని పోలీసు స్టేషనుకు ఫోన్ చేయగా "పొద్దున్నే వచ్చి దర్యాప్తు చేస్తానని" అక్కడ కాపలా వున్న జమేదారు చెప్పాడట.

అప్పటికి ఒకటి రెండు వారాలకు పూర్వం సమాచారశాఖలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి ఇంట్లో ఒక ట్రంకుపెట్టె పోయింది. ఆ తరువాత ఆ బురదలో ఖాళీ పెట్టె దొరికింది.

మరొక సంఘటన నుండుల సంస్థ ప్రతినిధులలో ఒకరు గట్టిగా తన పెట్టెకు తాళం వేసుకుని పొద్దున్నే బయటికి వెళ్ళి సాయంకాలం తిరిగివచ్చి చూచుకుంటే పెట్టెకు వేసిన తాళం వేసినట్టే ఉందిగానీ, అందులోని కొన్ని సామానులు పోయినవి.

ఇంకొక సంఘటన ఒక, మహిళ రిక్షాలో వెళ్ళి ఫలానావారి ఇల్లు ఇదేనా అడిగి లోపలికి వెళ్ళిందట, ఆ ఇంట్లో ఎవరూ లేరు. అక్కడ కనిపించిన ఒక పెట్టెను చేత పట్టుకుని ఆ మహిళ అంతర్ధానమైంది. మరి ఆ పెట్టె ఏమైందో, ఆమె యేమైందో ఇంతవరకూ అంతు లేదు.

నగర పోలీసు శాఖకు కంట్రోలుగదివున్నది. అవసర పడ్డప్పుడు వారికి టెలిఫోన్ చేయవచ్చు. అయితే మరి వారికు తెలియచెయ్యడానికి టెలిఫోన్ అనే దొకటి దొరకాలి గదా!

బీహార్‌లో దుర్భర ఆహార పరిస్థితి

జయప్రకాష్ హెచ్చరిక

పాటనరాయ్, అక్టోబర్ 19: ప్రస్తుతం బీహార్‌లో వంటి దుర్భర ఆహార పరిస్థితి గత ఏభై సంవత్సరాలలో ఎన్నడూ కలగలేదనీ, ఈసమస్య గ్రామదారోద్యమ వల్లనే పరిష్కారం కాగలదనీ శ్రీ జయప్రకాష్ నారాయణ అన్నారు, దున్నేవారికి పొలం చెందినప్పుడే పంట అధికంగా పండుతుందనీ, అంతవరకూ ఈ పరిస్థితికి మోక్షం లేదనీ ఆయన అన్నారు.

పారిశ్రామిక అంశాల్లో పూర్తి సామరస్యం

ప్రణాళిక విజయానికి ముఖ్యమని సేన్ ప్రకటన

కలకత్తా, అక్టోబరు 19: రెండో ప్రణాళిక జయప్రదం కావటానికి, పారిశ్రామిక సంబంధాలలో పూర్తి సామరస్యాన్ని తీసుకురావాలని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ అశోక్ సేన్ తెలియజేశారు.

భారత కార్మికమండలి, పశ్చిమ బంగాళ అధికారుల సమావేశాన్ని ప్రారంభిస్తూ కార్మికులు బాధ్యతారహితంగా కొనసాగిస్తున్న ఆందోళనకు వీరు విచారం తెలిపారు. పారిశ్రామిక రంగంలో రాజకీయాలు ప్రవేశించటాన్ని సహించేది లేదనిగూడా శ్రీ సేన్ హెచ్చరించారు. దేశం, గొప్ప పారిశ్రామిక ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకున్నదంటూ, అవి జయప్రదంగా అమలు జరిగితేనే, అభివృద్ధికి వీలుంటుందన్నారు. మధ్యవర్తి పరిష్కారం, రాజీలకు సంబంధించిన యంత్రాంగాన్ని అభివృద్ధి పరచటం ద్వారా కార్మిక సంక్షేమాన్ని సాధించాలని కేంద్రమంత్రి సూచించారు. సమ్మెలు, సంస్థల మూసివేతల్లాంటి దుర్యలకు దిగకూనికి మనకు స్తోమత లేదన్నారు.

రవాణా జాతీయం: 9 ఏళ్లదాకా వాయిదా

రాష్ట్ర కమీషనర్ల సమావేశంలో వాయిదా

ముసూరీ, అక్టోబరు 19: సామాను రవాణాను జాతీయం చేయటాన్ని మూడవ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేవరకు వాయిదా వేయాలని రాష్ట్ర రవాణా కమీషనర్లు, కంట్రోలర్ల సమావేశం సిఫార్సుచేసింది. కేంద్ర రవాణాశాఖ ఉపకార్యదర్శి శ్రీ డి. డి. సూరి యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదిస్తే, రవాణా వ్యాపారస్థులకు మరో మిమ్మదేళ్ళపాటు రక్షణఉంటుంది.

రోడ్డు రవాణా సంస్థలకు చెందిన అధికార ప్రతినిధులుగూడా యీ సమావేశంలో పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వం, మోటారుకార్లు, విడిభాగాలు, టైర్లు, పెట్రోలు, డీజిల్ సూనెలపై అమ్మకం పన్నును, వాటి ఉత్పత్తిస్థానం వద్దనే విధించాలనీ, యీ విషయంలో రాష్ట్రప్రభుత్వాలు ప్రస్తుతం తీసుకుంటున్న వాటాలకు, కేంద్రం హామీ యివ్వాలనీ యీ సమావేశం సిఫార్సు చేసింది. రాష్ట్రప్రభుత్వాలు, మోటారుకార్లపై మొత్తంగా ఒకే పన్నును విధించాలనిగూడా వీరు కోరారు.

శ్రీ దామోదరం సంగటస్వామి మరియు శ్రీ రామమూర్తి ఆశీర్వదిస్తూ పద్యాలు చదివారు. శ్రీ వెడిపాటి సుబ్బరామశాస్త్రి మాట్లాడుతూ ఈ కళకం పూర్వ శతకములవలెగాక కావ్యత్వాన్ని సంతరించుకున్నదని చెప్పారు.

శ్రీ శ్రీరామమూర్తి కృతజ్ఞత లర్పించారు. స్వతంత్రమైన శైలిని తాము ఇష్టపడినకి అలవర్చుకున్నామన్నారు. అధ్యక్షులను, శ్రీ సత్యనారాయణను, నూతన పద్యాలతో సత్కరించారు. శతకంలోని కొన్ని పద్యాలు చదివారు.

శ్రీ జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రసంగిస్తూ బ్రహ్మ ఆరు రసములను సృష్టించగా కవి నవరసాలను సృష్టిస్తాడని ప్రతిభాజనితకవిత్వమే సార్వకాలికం కాగలదనీ తెలిపారు.

శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య శ్రీశ్రీరామమూర్తి సరస్వతీ పాత్రుడ్యసంచికను బహూకరించారు. శ్రీ చివుకుల సుబ్బరామయ్య వందనసమర్పించారు.

భద్రాచలం ప్రాంతంలో వెట్టి, మాగాణి, నష్టం

భద్రాచలం, అక్టోబరు 17: ఈ ప్రాంతంలో వర్షాలు లేక పరిస్థితి పోయింది. చెరువులలో చాలినంత నీరు లేక చెరువుక్రింద మాగాణి పంటకూడా నష్టమవుతోంది. మిరప మొండ రైతు సెనక్కలు నీరులేక ఎండిపోయాయి. పొగాకు తప్పదని బుజాల వరకు బాయి దాటి చేసి శిస్తుమాఫీ ఇవ్వాలని రైతులు ఆందోళన చేస్తున్నారు.

భారత వ్యాపారసంస్థకు అమెరికా బ్యాంకు ఋణం

బొంబాయి, అక్టోబరు 19: పైర్ల ఉత్పత్తికి ఉపయోగించే ఒక రేయాన్ దారాల ఫ్యాక్టరీని నెలకొల్పటంలో ఒక భారత వ్యాపార సంస్థకు, అమెరికా ఎగుమతి దిగుమతుల బ్యాంకు 18 లక్షల డాలర్ల ఋణం యిస్తున్నట్లు యివాళ ప్రకటించింది. ఈ ఫ్యాక్టరీ నిర్మాణం యంత్ర సామగ్రివగైరాలకు మొత్తం 60 లక్షల డాలర్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. న్యూయార్క్‌లోని రేయాన్ నిపుణులు యీ ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన సాంకేతిక సహాయాన్ని యిస్తారు.

ఈ అమెరికా బ్యాంకు భారత వ్యాపార సంస్థలకు యీవిధంగా ఋణం యివ్వటం యిది మూడవసారి.

రామమోహన ఆయుర్వేద కళాశాల

గుర్తింపుకోసం అభ్యర్థన

బణుకూరు, అక్టోబరు 17: శ్రీ రామమోహన ఆయుర్వేద కళాశాల పట్టభద్రుల 12వ సమ్మేళనం యీ నెల 14వ జరిగింది. శ్రీ కంభంపెట్టు విష్ణువర్ధనరావు అధ్యక్షత వహించారు.

శ్రీ గూడూరు సమళ్ళాయ సభను ప్రారంభిస్తూ ఆయుర్వేద వైద్యాన్ని ప్రభుత్వం ప్రోత్సహించాలని మిశ్రమ పద్ధతులు పనికిరావని సూచించారు.

మనకటి ముద్రాసు ప్రభుత్వంవలెనే ఆంధ్ర ప్రభుత్వంకూడా రామమోహన ఆయుర్వేద కళాశాలను గుర్తించాలని కోరుతూ తీర్మానించారు. కార్యవర్గం ఎన్నుకున్నారు.

శ్రీ దీవి సోదరులు అతిథిసత్కారం చేశారు. శ్రీ తుమ్మాజు పురుషోత్తమాచార్యులు వందనమర్పించారు. కార్యవర్గం పేర్లు:

అధ్యక్షులు: శ్రీ కంభంపెట్టు విష్ణువర్ధనరావు, ఉపాధ్యక్షులు: శ్రీ దీవి శ్రీనివాసాచార్యులు, శ్రీ మనుబోలు వెంకటశేషమూర్తి, ప్రధాన కార్యదర్శి: శ్రీ పోసుల శంకరరావు, సహాయ కార్యదర్శులు: శ్రీ ఉండేవల్లి కృష్ణమూర్తి, శ్రీ ముదిగొండ గోపాలరావు కోశాధ్యక్షుడు: శ్రీ దీవి వాజిపెయ్యాచార్యులు సభ్యులు: శ్రీయుతులు గాధిరాజు కోటంరాజు, గూడూరు సమళ్ళాయ, దివి రంగనాథాచార్యులు, అంచాడు భూనారాయణమూర్తి, అంబటి జగన్నాథరావు, ఈశ్వర వెంకటమూర్త్యనారాయణశర్మ, వినుకొండ వాయుగ్రీవాచార్యులు. ఏకా సుశీలాదేవి, ప్రతివాది భయంకర అప్పన్నాచార్యులు, పారుపూడి విశ్వేశ్వరరావు.

శబ్ద చాతుర్యంతో పాటు భావశిల్పం

విశ్వనాథ సత్యనారాయణ అభిభాషణ

విజయవాడ, అక్టోబరు 16: కావ్యకులు తమ కావ్యం ప్రదర్శించి తమ పరికరాలనుంచి మధుర సంగీతాన్ని సృష్టించినట్లు విశిష్ట శబ్దసంయోజనం చేసి భావశిల్పం ప్రకటించగల కవియే మధుర కవిత్వాన్ని సృష్టించగలడని శ్రీకవ్యనాథ సత్యనారాయణ నేడుమల్లి కొద్దున శతకాన్ని ఆవిష్కరిస్తూ పుష్టాటించారు. ఆంధ్రప్రదేశ్ విద్యా పరిషత్తు సమావేశాల సందర్భంలో రెండవ రోజున యీ కార్యక్రమం జరిగింది. శ్రీ కప్పాల లక్ష్మణాదాధానులు అధ్యక్షత వహించారు. శతకాన్ని శ్రీ ధూళిపాళ శ్రీరామమూర్తి రచించారు.

అధ్యక్షులు మాట్లాడుతూ కవిరచనా ప్రతిభ నుగ్గడించారు. శ్రీ సత్యనారాయణ ఆవిష్కరణ జరుపుతూ భావశిల్పం, శబ్దచాతుర్యం, రెండూ అవసరమని చెప్పారు. భావసాధనం కవికి మిక్కిలి కష్టంకలిగించే విషయం నిజమే నన్నారు. శ్రీరామమూర్తి ప్రతిభను ప్రశంసిస్తూ మహాకావ్యలలో కనిపించే విశిష్టమైన మార్గం వీరి కావ్యములలో లేక పోలేదన్నారు.

శ్రీ దామోదరం సంగటస్వామి మరియు శ్రీ రామమూర్తిని ఆశీర్వదిస్తూ పద్యాలు చదివారు. శ్రీ వెడిపాటి సుబ్బరామశాస్త్రి మాట్లాడుతూ ఈ శతకం పూర్వ శతకములవలెగాక కావ్యత్వాన్ని సంతరించుకున్నదని చెప్పారు.

శ్రీ శ్రీరామమూర్తి కృతజ్ఞత లర్పించారు. స్వతంత్రమైన శైలిని తాము ఇష్టపడినకి అలవర్చుకున్నామన్నారు. అధ్యక్షులను, శ్రీ సత్యనారాయణను, నూతన పద్యాలతో సత్కరించారు. శతకంలోని కొన్ని పద్యాలు చదివారు.

శ్రీ

టిక్కెట్టులేని ప్రయాణికులవద్ద రు 3337 వసూలు

నంబూరు సత్తెనపల్లి రైళ్లపై రైల్వే అధికారుల ఆకస్మిక దాడి

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, అక్టోబరు 19: డివిజనల్ కమ్మర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ సి. వి. బి. మీనన్ గతరాత్రి తగు సిబ్బందిని వెంటతీసుకొని నంబూరు, సత్తెనపల్లి, స్టేషనులవద్ద రైళ్లను అకస్మాత్తుగ ఆపుజేసి 200 మంది టిక్కెట్ లేని ప్రయాణికులను పట్టుకొని రు 3337 వసూలుచేశారు. ఇంత పెద్ద దాడి యీ ప్రాంతాలలో ఇదివరకు జరగలేదు.

రైల్వే మేజిస్ట్రేటు శ్రీ కొమ్మకూరి నరసింహారావు వీ రం దరి నీ విచారించి జుల్మానా విధించారు. మొత్తం రూ 3337 వసూలయింది. మొదట నంబూరు వద్ద యీదాడి జరిగింది. ఇక్కడ పట్టుబడినవారిలో చాలామంది విద్యార్థులు. వీరందరికీ జుల్మానాలు రూ 10 మొదలుకొని రూ 100 వరకు విధించారు. ఇలా పట్టుపడిపోవడం మూలంగా అక్టోబరు స్కూల్ ఫైనల్ పరీక్షలకు కొందరు హాజరుకాలేకపోయారు. వారి తల్లిదండ్రులు వచ్చి జుల్మానాలు తొలగించి విడుదల చేయించారు.

సత్తెనపల్లిలో ఆకస్మికంగా దాడి జరుగుతుందని ముందుగానే ప్రయాణీకులకు అచూకీ ఇచ్చి వందకు ఒక రైల్వే గార్డును ఉద్యోగంనుంచి తాత్కాలికంగా తొలగించారు.

విద్యార్థుల పేర్లను, ఫోటోలను ప్రచురింపజేస్తామని శ్రీ మీనన్ బెదిరించగా విద్యార్థులు ఇక నుంచి ఇలా ప్రయాణాలు చేయమని లిఖిత హామీలిచ్చారు. ఈనిర్ణయం తమ తమ కళాశాలల్లో ప్రచారం చేస్తామంటూ ఒక సంఘం కూడా ఏర్పాటుచేశారు.

రైల్వే వంతెనల భద్రత రక్షణ సంఘం

మద్రాసు, అక్టోబరు 19: వరుదల వల్ల దెబ్బతగిలే నిర్మాణాల పరిస్థితిని అపుడపుడు గమనిస్తూ రైల్వేవంతెనలు రైల్వేమార్గాలు పబ్లిక్ వర్క్స్ భద్రతను సంరక్షించేందుకు అవసరమైన రైల్వే పరిపాలన రాష్ట్రప్రభుత్వాల పరస్పర సహకారభావంతో సివిల్ ఇంజనీర్లు రైల్వే ఇంజనీర్లు కలిగిన ఒక సంఘాన్ని మద్రాసు ప్రభుత్వం నియమించి ఉన్నది. ఈ సంఘంలో యీ దిగువ ఉద్యోగులు సభ్యులుగా ఉంటారు. చీఫ్ ఇంజనీరు (నీటి పారుదల) చీఫ్ ఇంజనీరు (రహదారులు) డిప్యుటీ చీఫ్ ఇంజనీరు (నీటిపారుదల) అడవుల చీఫ్ కన్సర్వేటరు స్థానిక సంస్థల ఇన్స్పెక్టరు, అసిస్టెంటు అగ్రికల్చరల్ ఇంజనీరు (సివిల్) దక్షిణరైల్వే తరపున ఒక రైల్వేఇంజనీరు చీఫ్ఇంజనీరు (నీటి పారుదల) సంఘానికి అధ్యక్షుడుగాను డిప్యుటీ చీఫ్ఇంజనీరు (నీటి పారుదల) కార్యదర్శిగాను వ్యవహరిస్తారు.

ఖాదీ గ్రామోద్యోగ భవన్

మద్రాసు, అక్టోబరు 17: నిన్న ఉదయం ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరిపిన ఖాదీ గ్రామోద్యోగ భవన్‌ను గవర్నరు డా. పి. వి. రాజమన్నార్ దర్శించారు. ఆ విక్రయశాల వివిధ భాగాలలో ప్రదర్శితమైన పలు రకాల దుస్తులు, చేతిపనులను శ్రీ రాజమన్నార్ శ్రద్ధతో అరగంట సేపు చూచి మెచ్చుకున్నారు. "ఈ కొట్టులోని అనేక రమణీయ వస్తువులు ఆకర్షణంతమైన వస్త్రములు చూచి నాకు చాలా ఆనందం కలిగింది. మానవులు తయారుచేసిన యంత్ర పరికరాలవల్ల ఉత్పత్తి అయ్యే సామూహిక శ్రమతోటి అత్యంత సున్నితములైన వస్తువులు అద్భుతంగా తయారు అవుతున్నాయనే సంగతి యీ కొట్టులో వస్తువులను చూచిన వారికి తెలియగలదు. ఈ భవనంలోని వస్తువులు చూడడంవల్ల ప్రజలకు ఖాదీపట్ల అభిమానం ఎక్కువగనే విశ్వాసం నాకు కలుగుతోంది" అని శ్రీ రాజమన్నార్ తమ అభిప్రాయాన్ని వ్రాశారు.

ప్రయాణికుల సంఘం విజ్ఞప్తి

కొవ్వూరు, అక్టోబరు 18: తెలంగాణా ప్రాంతంలో బస్సులు ప్రభుత్వ నిర్వహణలో ఉన్నవి. ఆంధ్రప్రాంతంలోని బస్సులలో కంటే ఆ బస్సులలో ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నారు. కనుక కృష్ణాజిల్లాలో నిజస్వలాభ వ్యాధీపంచేసుకొని నిర్వహించే ఆలోచనలను ప్రస్తుతానికి విరమించుకోవలసినదిగా ప్రభుత్వానికి పశ్చిమగోదావరి జిల్లా బస్సు ప్రయాణికుల సంఘం విజ్ఞప్తిచేసింది. సమావేశానికి శ్రీ ఉప్పల నరసింహమూర్తి అధ్యక్షతవహించారు. అపలేరామ్ ప్రభుత్వబడ్జెట్‌లో లోటు. కేంద్రప్రభుత్వం నుంచి ధనసహాయం రావటంలేదు. కనుక ఇటువంటి పరిస్థితులలో బస్సురవాణా పరిక్రమను జాతీయం చేసే సంకల్పాన్ని విరమించుకోవలసినదిగా మరొక తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ఇప్పటి మాదిరిగానే వ్యాపారస్థుల నిర్వహణలో బస్సులుంటే ప్రయాణికులకు వీలుగా ఉండవచ్చేకాక సంఘవస్థ ప్రణాళిక అంటే వ్యాపారస్థుల సమ్మతం బలపడుతుందని కూడా తీర్మానంలో వివరించారు.

హరిజనులకు స్థలాలు త్వరగా మంజూరయ్యేట్లు చట్టం సవరించాలి

తాడేపల్లిగూడెం, అక్టోబరు 17: హరిజనులకు ఇండ్ల స్థలాలు, భూములు మంజూరులో చాలా కాలయాపన జరుగుతున్నందున, ఈ ఆలస్యం నివారించి త్వరగా మంజూరు చేయడానికి వీలుగా చట్టాన్ని సవరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ అస్పృశ్యతా నివారణ మహాసభలలో తీర్మానించారు. దేవాలయ ధర్మకర్తలగాను, దేవాదాయ శాఖ ఉద్యోగులుగాను, హరిజనులను ఎక్కువగా నియమించాలని విజ్ఞప్తి చేశారు. తాళ్లముదునూరుపాడు, తోకలపల్లి గ్రామాలలో హరిజన కాలనీల నిర్మాణానికి అయ్యే ఖర్చులో హరిజనులు భరించాల్సిన వాటా మొత్తం తగ్గించి ప్రభుత్వ సహాయం పెంచాలని సూచించారు. అస్పృశ్యతానిర్మూలన ప్రోత్సహించే కథలు, పాటలు, వ్యాసములు ఎక్కువగా వుండేటట్లు పాఠశాలల్లో పాఠ్యగ్రంథాలు రూపొందించాలని కోరారు. హరిజనులకు మంజూరు చేసే ఇండ్ల స్థలాలమధ్య ఆక్కడక్కడ ఇతర పనుకబడిన కులాలవారికి కూడా స్థలాలు మంజూరుచేయాలని కోరారు.

ప్రొద్దుటూరు సర్వోదయ నాటక సమాజం

ప్రొద్దుటూరు, అక్టోబరు 14: సర్వోదయ నాటకసమాజం సర్వసభ్య సమావేశం శ్రీ బి. సుబ్బారెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగింది. కిందటిసంవత్సరం సమాజం కార్యకలాపాలను శ్రీ పి. వెంకటసుబ్బారావు వివరించారు. రెండుమూడాల కొకనాటకమైనా ప్రదర్శించాలని నిర్ణయించారు.

ఈ క్రింది కార్యవర్గం ఎన్నికైనారు: అధ్యక్షుడు—శ్రీ కె. సి హెచ్. రెడ్డి ఉపాధ్యక్షుడు-శ్రీ ఎమ్. శ్రీనివాసులు కార్యదర్శి—శ్రీ జి. జనార్దనరావు, సహాయ కార్యదర్శులు—శ్రీయుతులు పి. వెంకటసుబ్బారావు, ఎమ్. చంద్రశేఖర్ గారలు. కోశాధికారి—శ్రీ డి. కృష్ణమూర్తి, కార్యవర్గసభ్యులు—శ్రీయుతులు ఎస్. పి. మహబూబ్ సాహెబ్, భీమారావు, కె. రంగస్వామి, ఎ. శివరామశాస్త్రి, వి. వి. సుబ్రహ్మణ్యంగారలు.

సలహాసంఘం: శ్రీయుతులు ఆర్. చంద్రపుల్లారెడ్డి, వి. సుబ్బారెడ్డి, పి. వి. రంగారెడ్డి, ఎస్. వీరనారాయణరెడ్డి, కె. వేమయ్య, కె. సుబ్బయ్య, ఎ. పద్మనాభశాస్త్రి, పి. కృష్ణమూర్తి శాస్త్రి, కొప్పరపు సుబ్బారావు గారలు.

నిర్వాహకసంఘం: శ్రీయుతులు కమ్మాసాహెబ్, తత్తూరు సుబ్బన్న, జి. జనార్దనరావు, శ్రీమతి యశోదాదేవి, వి. ఎస్. శ్యామలాదేవిగారలు.

కృష్ణాజిల్లాలో నాటికల పోటీ

పామర్రు, అక్టోబరు 14: సంక్రాంతి పండుగలలో కృష్ణాజిల్లాలో నాటికల పోటీ జరపాలని ఇటీవల జరిగిన లలిత కళా సమితి సమావేశంలో నిర్ణయించారు. సమావేశానికి శ్రీ చావలి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

భారతీసమితి అధ్వర్యాన కళిదాస మహాకవి జన్మదినోత్సవం జరిగింది. సభకు శ్రీ టి. వీరాంజనేయులు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కోగంటి దుర్గా మల్లీఖార్జునరావు, టి. తిరుమలరావుగారలు ప్రసంగించారు.

మద్రాసు నగరపాలకసంఘం కార్యాలయంవద్ద ఒక క్రీడామందిరానికి గవర్నరు శ్రీ పి. వి. రాజమన్నారు ఇటీవల శంకుస్థాపన చేశారు.

వరదాపురం (మద్రాసు)లో నెలకొల్పిన కొత్త ప్రాథమిక పాఠశాలకు ఇటీవల ప్రారంభోత్సవం జరిగింది: డిప్యూటీ మేయరు శ్రీ రామదాసు, కమీషనరు శ్రీ బాలసుబ్రహ్మణ్యం, మేయరు శ్రీ శ్రీనివాసన్, శ్రీ గుంటూరు నరసింహారావు.

మద్రాసులో అగ్నిమాపక వారోత్సవాలు: ఎగ్మూరు అగ్నిమాపకదళ కేంద్రంలో అగ్నిమాపక ప్రదర్శనకు, స్థానికసంస్థలమంత్రి శ్రీమతి లోర్దమ్మాళ్ సైమన్ అక్టోబరు 18 న ప్రారంభోత్సవం చేశారు.

59 ఆఖరుకల్లా వ్యవసాయ కూలీలకు కనీసవేతనం

వ్యవధి ఇంకా పొడిగించరాదని కార్మిక మంత్రుల నిర్ణయం

హైద్రాబాదు, అక్టోబరు 19: వ్యవసాయ కూలీలకు కనీసవేతనాలను అమలుపరచడంలో, ఇంకేమాత్రమూ గడువు పొడిగించరాదని, 1959 డిసెంబరునాటికి కనీసవేతనాలు అమలుజరిపి తీరాలని వివిధరాష్ట్రాలకార్మికమంత్రులు న్యూఢిల్లీ సమావేశంలో ఖండితంగా నిర్ణయించారు.

15, 16 తుదీలలో ఆ సమావేశంలో పాల్గొని వచ్చిన రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఈ సంగతి చెప్పారు.

శ్రీ సంజీవయ్య ఇంకా యిలా అన్నారు.

"వ్యవసాయ కూలీల కనీస వేతన చట్టంచేసి పదేళ్లు అయింది. అయితే కనీస వేతనాలు అమలు జరపడంలో ఈ పదేళ్లలోనూ అభివృద్ధి ఏమీ కన్పించలేదు. 1959 డిసెంబరుకల్లా ఈ కనీస వేతనాలను అమలుజరపాలని ఇక గడువు పెంచడం ఉండదని కేంద్ర ప్రభుత్వ కార్మికమంత్రి ఖచ్చితంగా చెప్పారు.

"ఆంధ్రప్రదేశ్‌లో 14 గ్రామాలలో ఈ కనీస వేతనాలను నిర్ణయించడమైంది. ఈ గ్రామాలు ఆంధ్రలో అనేక జిల్లాలకు, తెలంగాణాలోని జాహూబాదు జిల్లాకు చెందినవి. ఈ గ్రామాలలో నిర్ణయించిన కనీస వేతనాలు ఎలా అమలుజరుగుతున్నదీ నివేదిక పంపవలసినదిగా రెవిన్యూ బోర్డును ప్రభుత్వం అడిగింది. ఆ నివేదిక కోసం ప్రభుత్వం ఎదురుచూస్తోంది. అది అందగానే, రాష్ట్రంలో మిగతా ప్రాంతాలలో కూడా కనీసవేతనాలు నిర్ణయించేందుకు తీసుకోవలసిన చర్యలను ప్రభుత్వం పరిశీలిస్తుంది.

న్యాయస్థానాల ఆజ్ఞలను అమలు జరపడానికి అన్ని చర్యలు తీసుకోవాలని కార్మిక మంత్రులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వానికి అధికారం ఉన్న సందర్భాలలో చర్యతీసుకొంటుంది. ప్రస్తుతపు చట్టాలు, నిబంధనలు వీటినిసవరించి రాష్ట్రప్రభుత్వాలకు అధికారాలు లేకపోయినట్లయితే, అటువంటి అధికారాలను కల్పించడానికి పారిశ్రామిక వివాదాల చట్టాన్ని కేంద్రప్రభుత్వం సవరిస్తుంది.

అస్థానకవి జన్మదినోత్సవ కార్యక్రమాలు

రాజమండ్రి, అక్టోబర్ 17: ఆస్థాన కవి శ్రీ పాదకృష్ణమూర్తిశాస్త్రి 92 వ జన్మదినోత్సవ సందర్భంలో, రెండవనాటి కార్యక్రమం శ్రీ వీరేశలింగపుర మందిరంలో, శ్రీ జొన్నలగడ్డ పట్టాభిరామయ్యగారి అధ్యక్షతన జరిగింది. సభాధ్యక్షులు శ్రీ తల్లావఝుల శివశంకరశాస్త్రి, శ్రీ కృష్ణమూర్తిశాస్త్రి పాండిత్య ప్రతిభనూ, రచనా శక్తినీ ప్రశంసించారు. ప్రసంగించారు.

మూడవనాటి సభకు నిన్న శ్రీ స్వామి నిర్వికల్పానంద అధ్యక్షతవహించారు. శ్రీయుతులు భీమిడిపాటి కామేశ్వరరావు, మండిగరాజారావు, ముట్నూరి వెంకటసోమసుందరం, రామేన అదినారాయణ ప్రభృతులు శ్రీ శాస్త్రి పాండిత్యకృషి, దీక్షితత్వరతనూ, ప్రస్తుతించారు.

అంబర్ చరఖా సహకార కేంద్రం

పట్టణంలోనూ, తాలూకాలోనూ, అంబరు చరఖాతో నూలు వడకే యేర్పాట్లుచేసే తలంపుతో ఒక సహకార సంస్థ యేర్పడింది. శ్రీమతి కంటి పూడి కమలాదేవి యీ సంస్థకు వ్యవస్థాపకురాలు. మొన్న శ్రీ దాట్ల సత్యనారాయణరాజు అధ్యక్షతన "కృష్ణ నాయర్ హోటల్"లో జరిగిన సహకార వాదుల సభలో, యీ సంస్థకూ కేంద్రమువకూ, సహకార సంస్థల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ యు. వి. గోపాలరావు ప్రారంభోత్సవం జరిపారు.

స్కంధషష్ఠి మహోత్సవం లక్షార్చన వైభవం

మద్రాసు, అక్టోబరు 19: పాతచాకలపేట బసవయ్య వీధిలో కలశ్రీ కపిలవినాయక దేవస్థానములో శ్రీ సుబ్రహ్మణ్యస్వాముల వారికి యీనెల 23 వ తేదీనుండి 28 వ తేదీవరకు స్కంధషష్ఠి మహోత్సవము "లక్షార్చన వైభవము" ప్రతిరోజు సాయంత్రం 6 గం॥ నుంచి 9 గం॥ వరకు ధూపదీప ఆరాధనలు జరుగుతవి.

పశ్చిమ కోస్తా నదీ జల వినియోగం

మదరాసు కేరళ మంత్రుల చర్చ

త్రివేంద్రం, అక్టోబరు 18: పోలయార్, పరాంబకుళం నదీ జలాల వినియోగం గూర్చి మదరాసు కేరళ మంత్రుల చర్చ ఇవ్వాళే ప్రారంభమైంది. గంటన్నరసేపు ఇవ్వాళే జరిగిన చర్చలు రేపుకూడా కొనసాగుతాయి.

మదరాసు తరపున ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, నీటి పారుదల మంత్రి శ్రీ యం. భక్తవత్సలం కేరళ తరపున ముఖ్యమంత్రి శ్రీ ఇ. యం. ఎస్. నంబూద్రిపాద్, ఆర్థిక మంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్ న్యాయశాఖ మంత్రి శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ చర్చలలో పాల్గొంటున్నారు. నీటిపారుదల శాఖ కార్యదర్శులు, ప్రధాన ఇంజనీర్లు హాజరవుతున్నారు.

ఇక్కడకు చేరగానే మాట్లాడుతూ రెండు రాష్ట్రాలకు లాభం చేకూరేటట్లుగా నదీజలాల వినియోగం గూర్చి కేరళ మంత్రులతో మాట్లాడుతూవాళ్ల సమస్యాభావంతో వచ్చామని శ్రీ సి. సుబ్రహ్మణ్యం చెప్పారు.

పి. యస్. పి. నాయకుల శిబిరం

విదేశాంగ వ్యవహారాలపై 'పునరాలోచన'కు

న్యూఢిల్లీ, అక్టోబరు 18: ప్రజాసోషలిస్టుపార్టీకి చెందిన పందమంది పార్లమెంటు సభ్యులు, కార్యకర్తలు యీ 25 వ యిక్కడ సమావేశమై, విదేశాంగ వ్యవహారాలను పునరాలోచిస్తారు. దేశంలోని ఆర్థిక రాజకీయ సమస్యలను పార్టీ వ్యవస్థాత్మక విషయాలపై గూడా వీరు చర్చలు జరుపుతారు. ఈ పార్టీలోని ఆర్థికశాస్త్రజ్ఞులు, కార్మిక వ్యవహారాలు తెలిసిన నిపుణులు యిందులో పాల్గొంటారు. ఈ ప్రజాసోషలిస్టుపార్టీ వాటి శిబిరం ఎనిమిదిరోజులపాటు కొనసాగుతుంది.

ఇంజనీరింగు వస్తువుల ఎగుమతి

న్యూఢిల్లీ, అక్టోబరు 18: ఈసంవత్సరం జనవరినుండి ఆగస్టు ఆఖరు వరకూ 8 కోట్ల విలువగల ఇంజనీరింగ్ యంత్రసామగ్రి మనదేశంనుండి ఎగుమతి అయింది.

అగ్రరాజ్యత్రయ సమావేశం జరగదు

లండను, అక్టోబరు 18: అమెరికా బ్రిటన్, రష్యా అధిపతులు సమావేశం జరిగే సూచన యేమీ లేదని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

వచ్చేవారం వాషింగ్టన్‌లో బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్, అమెరికా అధ్యక్షుణ్ణి కలుసుకొనే సందర్భంలో ఇటువంటి సమావేశం జరుగుతుందని, పత్రికలలో ఊహాగానం జరుగుతోంది. ఇందుకు సమాధానంగా బ్రిటిష్ విదేశాంగ ప్రతినిధి పై విషయం చెప్పారు.

సెలవు దినాలలో కొట్లు పెట్టినందుకు జరిమానా

తెనాలి, అక్టోబరు 15: వారాంతాన ఇచ్చే సెలవు దినాలలో కూడా దుకాణాలు తెరిచి వుంచి, వ్యాపారం సాగిస్తున్నారనే నేరంమీద కిరాణా దుకాణపు యజమాని శ్రీ అన్నపరపు కోటయ్యకు రు 10, పంటచెరుకు వ్యాపారస్తురాలు శ్రీమతి కేసరి లక్ష్మమ్మకు రు 5 సబ్ మేజస్ట్రేట్ జరిమానా విధించారు.

అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. వెంకటేశ్వరరావు పై ఇద్దరిపైనా నేరారోపణ చేశారు. (స్వ.వి.)

బహుమతివలె ఆదర్శమైనది
పొదుపును ప్రోత్సహిస్తుంది....

DENA BANK

క్యాష్ సర్టిఫికేట్లు	చిన్న వెండి కడ్డీలు
ఇచ్చు వడ్డీ 2¾% నుండి 4¼% వరకు	ఐ. జి. టంకసాల ముద్ర కలిగియున్నవి

వివిధ విలువలలో లభించును
భవిష్యత్తుకై నిల్వచేయండి
దేవ్‌కరన్ నాన్‌జీ బ్యాంకింగు కంపెనీ లిమిటెడ్.
హెడ్ ఆఫీసు : బొంబాయి.

హైదరాబాద్
ఆటోసర్వీస్
మెహతా మహల్ | ఫోన: 6283 | మహాత్మాగాంధీ రోడ్, | తంతి: ROMOILS
సికిందరాబాద్
ప్రొప్రయిటర్లు:
మెసర్సు. చందూలాల్ మెహతా & కంపెనీ. (ప్రైవేట్) లిమిటెడ్.
బొంబాయి.

★

ఆంధ్ర ప్రదేశము నందంతట యీ క్రిందివాటిని "నవ్వలయి చేయుటకు, సర్వీసుచేయుటకు" సంసిద్ధముగా నున్నవి

I ఎ. "పర్మనైట్ మెటాలిక్" కంప్రెస్ చేసి గ్రాఫైట్ చేయబడిన ఆస్ బెస్టాస్ ఫైబర్ జంటింపులు.
బి. "ఆస్ బెస్టాస్" ప్యాకింగు.
సి. "ఆస్ బెస్టాస్" పగ్గాలు.
డి. "ఫెరోడో బ్రేక్ లైనింగ్" & క్లచ్ లైనింగ్.
II ఎ. "లాక్ హీడ్" బ్రేక్ ఫ్లూయిడ్, బ్రేక్ భాగాలు వగైరా.
III ఎ. "బ్రిక్కో" పిష్టను రింగులు.
బి. "కావ్‌మో" పిష్టనులు, సిలిండరు లైనర్లు
IV ఎ. "ఆబోలిట్" ఎలెక్ట్రికల్ మరియు ఇగ్నిషియన్ భాగాలు - జాడ్జి, ప్లీమత్, డీసోటో, క్రైస్లర్, స్టుడిబేకర్, ఫోర్డ్, విల్లీస్ జీప్ వగైరాలాంటి అమెరికాలో తయారయ్యే ప్రఖ్యాతి పొందిన బండ్ల కన్నింటికి పనికివచ్చేవి.
V ఎ. "సన్ బీమ్" ఆటో-బల్బులు, చెనుక-ప్రక్కలైటులకు.

బోనస్సు కొరకు వేచి వుండండి

ఎందుచేతనగా లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యొక్క అవ్వు ఆదాయ మొదటి వాల్యూఏషను, 1957 డిశంబరు 31 వ తేదీన జరుగునుగనుక.

"లాభములతో కూడిన" స్లాను ప్రకారము తీసుకొన్న పోలిసీలకు మరియు బీమా చేయబడిన పూర్తి సొమ్మునకు, 1957 డిశంబరు 31 వ తేదీ వరకు అమలులోవున్న పోలిసీలకు బోనసుయివ్వబడును.

జ్ఞాపకముంచుకొనండి:
మీ పోలిసీలకు వర్తించే నిబంధనలలో ప్రత్యేకముగా చెప్పబడి వుంటేనే తప్ప, 1957 డిశంబరు 31 వ తేదీన గాని అంతకు ముందుగాని సరెండరు చేసిన పోలిసీలకు మరియు పెయిడ్ అప్ చేసిన పోలిసీలకు సాధారణముగా బోనసుయివ్వబడదు

వచ్చే లాభమును ఎందుకు పోగొట్టుకుంటారు? ప్రీమియములను ఎప్పటికప్పుడు చెల్లించుతూ మీ పోలిసీలను అమలులో వుంచండి.

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna. at The Andhra Patrika Press, 6 & 7 Thamba Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.